

నేటి దినపత్రిక
# సూర్య
ఉత్తరాంధ్ర
గురువారం 6-2-2025 పేజీలు 12
www.suryaa.com
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం శ్రీకాకుళం


## హెూం మంత్రి అనితను మర్యాదపూర్వకంగా కలిసిన థర్డ్ స్పెషల్ మెజిస్ట్రేట్



**విశాఖపట్నం, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్**
నూతన సంవత్సర ఆరంభం సందర్భంగా హెూంమినిస్టర్ గారిని మర్యా దపూర్వకంగా కలిసిన థర్డ్ స్పెషల్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ టీవీ రమణ, శివ వడ్లమూడి హెూమ్ మినిస్టర్‌కు భగవంతుడు నిండు ఆరోగ్యాలు ప్రసాదించి, అత్యున్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు.

# సౌత్ కోస్ట్ రైల్వేకి మహర్ధశ

### విశాఖ కేంద్రంగా నాలుగు డివిజన్లు -సుధీర్ఘ చరిత్ర కలిగిన వాల్తేరు డివిజన్ మాయం -అందాల అరకు మార్గం రాయగడ డివిజన్‌లోకి.. -కొత్త జోన్‌కు భారీ ఆదాయం సమకూరేందుకు పెద్ద పీట

**విశాఖపట్నం, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్**
విశాఖ కేంద్రంగా నూతన రైల్వే జోన్ సరిహద్దులను బుధవారం భారతీయ రైల్వే ప్రకటించింది. దక్షిణ కోస్తా రైల్వే జోన్‌కు మహర్ధశ పట్టేలా నూతన సరిహద్దుల ప్రకటన ఆశావహుల్లో మరింత ఉత్సాహాన్ని నింపింది. సరిహద్దులు తేలక అనేక ఏళ్లుగా ఈ జోన్ పరిస్థితిపై అనుమానాలు లేవనెత్తాయి. ప్రధాని నరేంద్ర మోడీ గత మాసంలో కొత్త రైల్వే జోన్ నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టినప్పటి నుంచీ వాల్తేరు రైల్వేలో మార్పులు శర వేగంగా జరుగుతూనే ఉన్నాయి. అందులో భాగంగానే వాల్తేర్ డివిజన్ పేరును విశాఖపట్నం డివిజన్‌గా మారుస్తూ నిర్ణయం తీసుకుంది. విశాఖ డివిజన్ పరిధిని కూడా మార్పు చేస్తూ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. సౌత్ కోస్టల్ రైల్వే జోన్ పరిధిలోకి విశాఖ, విజయవాడ, గుంటూరు, గుంతకల్లు డివిజన్లను చేర్చింది. రాయగడ రైల్వే డివిజన్ పరిధిని కూడా ఖరారు చేస్తూ కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. విశాఖ డివిజన్‌లో 410 కిలోమీటర్లు పరిధిని చేర్చారు రైల్వే అధికారులు. కొండపల్లి - మోటుమర్రి సెక్షన్‌ను సికింద్రాబాద్ డివిజన్ నుంచి విజయవాడ డివిజన్‌గా మారుస్తూ రైల్వే మంత్రిత్వ శాఖ నిర్ణయం తీసుకుంది.

**నెరవేరిన చిరకాల వాంఛ..!**
ఎన్నో రోజులుగా ఉత్తరాంధ్ర వాసులకు చిరకాల వాంఛగా ఉన్న సౌత్ కోస్టల్ రైల్వే జోన్ పరిధిని నిర్ణయించడంతో పాటు విశాఖ కేంద్రంగా విశాఖ రైల్వే డివిజన్‌ను ఏర్పాటు చేస్తూ కేంద్రం ఉత్తర్వులు ఇచ్చింది. దీంతో పాటు విశాఖ రైల్వే డివిజన్ పరిధిలో మొత్తం 410 కిలో మీటర్ల రైల్వే ట్రాక్‌ను చేరుస్తూ నిర్ణయం తీసుకున్నారు. విశాఖ డివిజన్ పరిధిని కూడా కేంద్రం మార్చింది. విశాఖ డివిజన్ పరిధిలో ఏయే మార్గాలను చేరుస్తున్నారనే విషయాన్ని కూడా వెల్లడించింది. అదే విధంగా సౌత్ కోస్ట్ రైల్వే జోన్ పరిధిలోకి విశాఖ, విజయవాడ, గుంటూరు, గుంతకల్లు డివిజన్లను మార్చారు. విశాఖ రైల్వే డివిజన్‌లో పలాస నుంచి విశాఖపట్నం దువ్వాడ, కూలేరు నుంచి విజయనగరం, నవపాడు జంక్షన్ వరకు.. సింహాచలం నార్త్ నుంచి దువ్వాడ బైపాస్ వరకు.. వడ్లపూడి నుంచి దువ్వాడ- విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ వరకు రైల్వే ట్రాక్ మొత్తం విశాఖ రైల్వే డివిజన్‌లోకి వస్తుందని కేంద్రం పేర్కొంది. రాయగడ రైల్వే డివిజన్‌లోని కొన్ని మార్గాలను విశాఖ పట్నం రైల్వే డివిజన్ పరిధిలోకి తీసు కొచ్చారు. రెండు డివిజన్ల పరిధిని ఖరారు చేశారు. విశాఖ రైల్వే డివిజన్‌ను కొత్తగా ఏర్పాటు చేయడంతో సౌత్ కోస్టల్ రైల్వే జోన్ పరిధిలోకి దాన్ని మార్చేశారు. ఇంతకు ముందు గుంటూరు, గుంతకల్లు, విజయవాడ రైల్వే డివిజన్‌లు సౌత్ సెంట్రల్ రైల్వే పరిధిలో ఉండేవి.. ఇప్పుడు వీటన్నింటినీ సౌత్ కోస్టల్ రైల్వే పరిధిలోకి తీసుకొస్తూ నిర్ణయం తీసుకు న్నారు. అయితే అందాల అరుకు మార్గం మాత్రం రాయ గడ డివిజన్‌లోకి వెళ్లిపోయింది. అయితే ఈ మార్గంలో మార్పులు జరుగొచ్చని అంచనా వేస్తున్నారు. కొత్త రైల్వే జోన్ కార్యకలాపాలు ప్రారంభమయిన రోజు నుంచీ అరుకు మార్గం విశాఖ డివిజన్‌లోకి రావొచ్చని రైల్వే వర్గాలు భావిస్తున్నారు. శ్రీకాకుళం జిల్లాలోని పలాస ఖుర్దా డివిజన్‌లో ఉండేది. కానీ అది తాజా మార్పుతో విశాఖ డివిజన్‌లో చేరింది.




**ఆదాయంలో టాప్ గేర్..!**
సౌత్ కోస్ట్ రైల్వేలో ఆదాయ వనరులు పుష్కలంగా ఉండేలా కేంద్రం చర్యలు తీసుకుంది. అందుకే ప్రధాన ఆదాయ మార్గాలున్న డివిజన్‌లను కొత్త జోన్‌లో చేర్చింది. ప్రయాణీకుల ఆదాయం పరంగా విజయవాడ, గుంటూరు, గుంతకల్ డివిజన్లు నిలుస్తాయి. ఇప్పుడు వాటికి తోడు విశాఖ డివిజన్ కూడా కలవడంతో మరింత వేగంగా రెవెన్యూ పెరిగే ఛాన్స్ ఉందని రైల్వే వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. అలాగే భవిష్యత్తులో అనేక నూతన రైళ్లు విశాఖ నుంచి బయల్దేరే ఛాన్స్ ఉంటుందని చెబుతున్నారు. ఏపీలో తీర ప్రాంత వ్యాప్తంగా అనేక నౌకా కేంద్రాలున్నాయి. వీటి ద్వారా రైల్వే మరింత విస్తరణ జరిగేలా కొత్త జోన్‌లో మార్పులు జరుగుతాయని అందుకనుగుణంగా ఆదాయం పెద్ద ఎత్తున పెరిగేలా ఏర్పాట్లు చేస్తున్నారని చెబుతున్నారు. ప్రయాణీకులకు అవసరమైన ప్రత్యేక రైళ్లను విశాఖ నుంచి అవసరం మేర నడుపుకునే వెసులు బాటు ఉంటుందని సంబరపడుతున్నారు.

## ఢిల్లీలో కేంద్ర మంత్రులతో మంత్రి నారా లోకేష్ వరుస భేటీలు

### లోకేష్ వెంట కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, ఎంపీలు సీఎం రమేష్, శ్రీభరత్ కూడా..





**అనకాపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:**
కేంద్రమంత్రులు రామ్మోహన్ నాయుడు, శ్రీనివాస వర్మ, రాష్ట్ర ఎం.పీ శ్రీభరత్ తదితరులతో కలిసి అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం రమేష్ పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, మానవ వనరుల శాఖామంత్రి నారా లోకేష్ ఢిల్లీ పర్యటనలో భాగంగా రెండో రోజు వరుసగా కేంద్రమంత్రులు రాజనాథ్ సింగ్, ధర్మేంద్ర ప్రధాన్, హెచ్డి కుమారస్వామి లతో వరుసగా జరిగిన సమీక్షలో నిర్వహించిన కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, శ్రీనివాస వర్మ, రాష్ట్ర పార్లమెంటు సభ్యులతో కలిసి పాల్గొన్న అనకాపల్లి ఎంపీ డాక్టర్ సీ.ఎం రమేష్. కేంద్ర రక్షణ శాఖమంత్రి రాజనాథ్ సింగ్‌ని వారి నివాసంలో భేటీ అయ్యి.. రాష్ట్రంలో డిఫెన్స్ క్లస్టర్ ఏర్పాటు చేయాలని మరియు డిఫెన్స్ రంగం పరికరాల తయారీలో పెద్ద ఎత్తున పెట్టుబడులు, ఉద్యోగ అవకాశాలు వస్తున్న నేపథ్యంలో కొన్ని యూనిట్లు రాష్ట్రానికి వచ్చేలా సహకరించాలని కోరినట్లు పేర్కొన్నారు. అనంతరం కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో సమావేశమై కెజిబివిలు, నైపుణ్య విద్య, ఐ సి టీ ఆధారిత అభ్యాసం, నాణ్యత పెంపుదలకు కేంద్రం నుంచి ఎపికి నిధుల కేటాయింపులు పెంచాలని, ఏపీలో ప్రాథమిక విద్యను బలోపేతం చేయడానికి ప్రతి పంచాయతీలో మోడల్ మిగతా 2లో

## డీ వార్మింగ్ డే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్




**పార్వతీపురం, ఫిబ్రవరి 5 మేజర్ న్యూస్ :**
జిల్లా వ్యాప్తంగా ఈ నెల 10న జరగనున్న జాతీయ నులిపురుగుల నిర్మూలన డీ - వార్మింగ్ డే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ వైద్యాధికా రులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాల య సమావేశ మందిరంలో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమ బ్యానరును బుధవారం కలెక్టర్, వైద్యు లతో కలిసి ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 10వ తేదీన జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం మరియు 17వ తేదీన మాప్ అప్ డే కార్యక్రమాలు జరగనున్నట్లు చెప్పారు. ఈ రెండు కార్యక్రమాలను విజయవంతం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. డీ వార్మింగ్ డే రోజున ఒకటి నుంచి 19 సం.రంల పిల్లలకు అల్బెండాజోల్ 400 మి.గ్రా మాత్రను నమలి మింగించాలను అన్నారు. ఒకటి నుంచి 5 సం.రంల పిల్లలకు అంగన్వాడి సెంటర్లలో, 6 నుంచి 19 ఏళ్ల పిల్లలకు ఆయా పాఠశాలలు, కళాశాలల్లో నమలి మింగించాలన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లోని పిల్లలకు ప్రభుత్వం దీనిని ఉచితంగా అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.ఎస్.భాస్కరరావు, డీసీహెచ్ఎస్ డా. బి.వాగ్దేవి, ప్రోగ్రాం అధికారి డా.టి.జగన్మోహనరావు, ఉప వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.కె.విజయ పార్వతి, ఐసీడీఎస్ పీడీ డా.టి. కనక దుర్గ, ఇతర వైద్యాధికారులు పాల్గొన్నారు.

## వక్ఫ్ స్థలాల పరిరక్షణకు చర్యలు

### పది రోజుల్లో సర్వే పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశాలు



**విజయనగరం బ్యూరో, ఫిబ్రవరి 5 ( మేజర్‌న్యూస్**
జిల్లాలోని వక్ఫ్ స్థలాల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆదేశించారు. జిల్లా స్థాయి వక్ఫ్ పరిరక్షణ కమిటీ సమావేశం కలెక్టర్ ఛాంబర్‌లో బుధవారం నిర్వహించారు. వక్ఫ్ స్థలాల పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. కలెక్టర్ అంబేద్కర్ మాట్లాడుతూ, వక్ఫ్ స్థలాలు అన్యాక్రాంతం అవ్వకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. జిల్లాలో మొత్తం 99 వక్ఫ్ స్థలాలను గుర్తించడం జరిగిందని, వీటిలో 32 స్థలాలను ఇప్పటికే నోటిఫై చేయడం జరిగిందని చెప్పారు. మొత్తం అన్ని స్థలాల వివరాలను రెండు రోజుల్లో సంబంధిత ఆర్‌డిఓలు, మున్సిపల్ కమిషనర్లకు అందజేయాలని వక్ఫ్, మైనారిటీ శాఖాధికారులకు సూచించారు. వివరాలు ఇచ్చిన పది రోజుల్లోగా వక్ఫ్ స్థలాలన్నిటినీ సర్వే చేసి, సరిహద్దులు నిర్ణయించాలని ఆర్‌డిఓలను, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. సరిహద్దులను నిర్ణయించడమే కాకుండా, సంబంధిత స్తలాల పటాలను కూడా తయారుచేసి ఇవ్వాలని చెప్పారు. ఇప్పటికే ఆక్రమణకు గురైన స్థలాలను తిరిగి స్వాధీనం చేసుకోవలసి ఉంటుందని, దీనిపై ఈనెల 25న సమావేశం నిర్వహించి చర్చించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో డిఆర్‌ఓ ఎస్.శ్రీనివాసమూర్తి, ఏఎస్‌పి సౌమ్యలత, డిపిఓ టి.వెంకటేశ్వరావు, ఎస్‌డిసి జోసెఫ్, జిల్లా రిజిస్ట్రార్ కుమారి, సర్వేశాఖ ఎడి రమణమూర్తి, ఆర్‌డిఓ డి.కీర్తి, మున్సిపల్ కమిషనర్లు పి.నల్లనయ్య, జె.రామప్పలనాయుడు, రామలక్ష్మి, అప్పలరాజు, జిల్లా మైనారిటీ అధికారి ఆర్ ఎస్ జాన్, వక్ఫ్‌బోర్డు ఇన్‌స్పెక్టర్ అబ్దుల్ షాహి షేక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లపై నోడల్ అధికారులతో సమావేశం



**అనకాపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:**
ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ కు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టరు మరియు జిల్లా ఎన్నికల అధికారి విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై పోలీసు మరియు నోడల్ అధికారులతో పోలీసు సూపరింటెండెంటు తుహిన్ సిన్హా తో కలిసి జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ 2025 ఫిబ్రవరి 27వ తేదీన నిర్వహించే ఎన్నికల నిర్వహణకు జిల్లాలో ఏర్పాట్లు పూర్తిచేయాలని తెలిపారు. జిల్లాలో 24 పోలింగు స్టేషన్లు ఏర్పాటుచేయడం జరిగిందని, ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని నియమించి వారికి శిక్షణ అందించాలని, అవసరమైనన్ని వాహనాలు సేకరించాలని తెలిపారు. బ్యాలెట్ బాక్సులను సిద్ధం చేయాలని తెలిపారు. ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రం, తిరిగి తీసుకొనుటకు రిషప్షను కేంద్రాలను ఏర్పాటుచేయాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బంది సేకరణ, శిక్షణ, సామగ్రి సేకరణ, అనుమతులు మంజూరు, మీడియాకు సంబంధించి ఏర్పాటుచేసిన కమిటీల నోడల్ అధికారులు వారికి అప్పగించిన విధులు ఖచ్చితంగా నిర్వహించాలని జిల్లా కలెక్టరు తెలిపారు. జనవరి 29వ తేదీనుండి అమలు లోనికి వచ్చిన ఎన్నికలప్రవర్తనా నియమావళి ఖచ్చితంగా అమలు చేయుటకు నియమించిన 27 బృందాలు, 24 ఫ్లయింగ్ స్క్వాడ్స్ కు చెందిన సిబ్బంది ఎక్కడా ఉల్లంఘనలు జరుగకుండా పర్యవేక్షించాలని, హెూర్డింగులు, ఫ్లెక్సీలు లేకుండా తొలగించాలని ఆదేశించారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణలో నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. ప్రతి నిబంధనపై ఎన్నికల సిబ్బంది అవగాహన కలిగి ఉండాలన్నారు. సందేహాలుంటే ఉన్నతాధికారులను అడిగి తెలుసుకోవాలన్నారు. పోలీసు సూపరింటెండెంటు తుహిన్ సిన్హా మాట్లాడుతూ పోలీసు శాఖ కు సంబంధించి ఎన్నికల నిర్వహణకు కంట్రోల్ రూమ్ ఏర్పాటుతో ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, ముఖ్యప్రణాలిక అదికారి జి. రామారావు, కలెక్టరు కార్యాలయ పరిపాలనాధికారి బి.వి.రాణి, జిల్లా రవాణా అధికారి మహెూహర్, జిల్లా ప్రజా రవాణా కె. పద్మావతి, డి.పి.ఆర్.సి. జిల్లా కోఆర్డినేటర్ నాగలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి ఆర్.శిరీషారాణి, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కె.ఇంద్రావతి, జిల్లా సర్వే అధికారి ఎస్. గోపాల రాజా, కలెక్టరేట సూపరింటెండెంట్‌లు డి. రాజేశ్వరి, పి.వి.రత్నం ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అసంఘటిత కార్మికులకు సామాజిక, ఆర్థిక భద్రతను కల్పించాలి

### లక్ష్యాలకు అనుగుణంగా వారిని ఈ-శ్రమ్ పోర్టల్లో నమోదు చేయాలి -అధికారులకు కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశాలు

**విశాఖపట్నం, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్**
జిల్లాలోని అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక, ఆర్థిక భద్రత కల్పించాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. లక్ష్యాలకు అనుగుణంగా వారి వివరాలను సంబంధిత పోర్టల్లో నమోదు చేయాలని సూచించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ మీటింగు హాలులో జరిగిన సమన్వయ సమావేశంలో ఆయన పలు అంశాలపై అధికారులకు మార్గదర్శకాలు జారీ చేశారు. 11,55,022 మందిని చేర్పించాలని లక్ష్యం కాగా ఇప్పటికే 5,88,055 మందిని రిజిస్టర్ చేశామని సమావేశంలో భాగంగా కార్మిక శాఖ ఉప కమిషనర్ సునీత వివరించారు. మిగిలిన 5,66,967 మంది వివరాలను నిర్ణీత గడువులోగా నమోదు చేయాలని ఈ సందర్భంగా మిగతా 2లో



## జాతీయ రహదారిపై ప్రమాదాల నియంత్రణకు చర్యలు

### జిల్లా ఎస్పీ వకుల్ జిందల్



**విజయనగరం క్రైం, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:**
విజయనగరం జిల్లా డెంకాడ, పూసపాటి రేగ మండలంలోని ఎన్ హచ్ 16 రహదారిపై ప్రమాదాలు జరిగే ప్రాంతాలను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, పోలీసు అధికారులు, ఎన్ హెచ్ ఏ అధికారులు సంయుక్తంగా బుధవారం పరిశీలించారు. జాతీయ రహదారి ఎన్ హచ్ 16 పై రహదారి ప్రమాదాలు జరిగే ప్రాంతాలను, బ్లాక్ స్పాట్స్ ను స్వయంగా పరిశీలించి, ప్రమాదాలకు కారణాలను అన్వేషించి, ప్రమాదాల నియంత్రణకు మిగతా 2లో


## తహసీల్దార్ వారి కార్యాలయం, గాజువాక

2018/యుఎల్‌సి ఎన్ఓసి - 20035
Sl.No. 97/2024/JA/ULC Dt. 16/01/2025

### పత్రికా ప్రకటన

గాజువాక మండలం, తుంగ్లాం గ్రామ కాపురస్తులు శ్రీ ఎస్.వెంకట సన్యాసి వర్మ, తండ్రి: ఎస్.ఎస్.ఎన్.రాజు, గారు క్రింద పట్టికలో తెలిపిన భూమికి (NOC) నిరభ్యంతర ధృవీకరణ పత్రము మంజూరు చేయవలసినదిగా కోరియున్నారు.

| గ్రామము పేరు | ప్లాట్ నెం. | సర్వే నెం. | విస్తీర్ణం |
|---|---|---|---|
| తుంగ్లాం | 44 | 71-2D2B | 425 చదరపు గజములు |

పైన తెలిపిన భూమికి 'నిరభ్యంతర ధృవీకరణ పత్రము' మంజూరు చేయుటకు ఎవరికైనా ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన అందిన 15 దినములలోగా శ్రీ తహసీల్దార్, గాజువాక వారికి లిఖితపూర్వకముగా తెలియజేయవలసినదిగా కోరడమైనది.

తహసీల్దార్, గాజువాక

## ఢిల్లీలో కేంద్ర మంత్రులతో..



(మొదటి పేజీ తరువాయి)

ప్రైమరీ స్కూళ్ల ఏర్పాటు సహకరించాలని కోరారు. అనంతరం కేంద్ర భారీపరిశ్రమల మంత్రి హెచ్ డి కుమారస్వామిని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఢిల్లీలోని ఆయన నివాసంలో కలిశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుజ్జీవనానికి సుమారు రూ.12వేల కోట్ల నిధులు విడుదల చేసినందుకు కుమారస్వామికి కృతజ్ఞతలు తెలిపారు. అనకాపల్లి వద్ద ప్రైవేటు రంగంలో ఏర్పాటుకానున్న ఆర్సెలర్స్ మిట్టల్, నిప్పాన్ స్టీల్స్ ఉక్కు పరిశ్రమ వల్ల ఏపీ యువతకు పెద్దఎత్తున ఉద్యోగావకాశాలు లభిస్తాయని, ఈ పరిశ్రమ ఏర్పాటుకు కేంద్రం తరపున అవసరమైన అనుమతులను త్వరితగతిన మంజూరు చేయాలని కోరారు.

## అసంఘటిత కార్మికులకు సామాజిక, ఆర్థిక భద్రతను కల్పించాలి

(మొదటి పేజీ తరువాయి)

కలెక్టర్ ఆదేశించారు. ఈ.ఎస్.ఐ., ఈపీఎఫ్ లేని 16 నుంచి 59 సంవత్స రాల వయసు గల కార్మికులను ఈ-శ్రమ్ లో నమోదు చేయాలని సూచించారు. అన్ని విభాగాల సమన్వయంతో పని చేసి లక్ష్యాన్ని చేరుకోవాలని నిర్దేశించారు. వ్యవసాయ, దాని అనుబంధ, చేతి వృత్తుల వారు, సేవా రంగంలో పని చేసే వారు, హమాలీలు, ఆశా వర్కర్లు, మత్స్యకారులు, పాల వ్యాపారులు, భవన నిర్మాణ రంగ కార్మికులు, స్వయం ఉపాధి పొందే వారు, కొరియర్ బాయ్స్, ఉపాధి హామీ కూలీలు, వలస కార్మికులు, తోపుడు బండి వర్తకులు తదితరులు ఈ అవకాశాన్ని ఉపయోగించు కోవాలని సూచించారు. గ్రామ, వార్డు సచివాలయాలు, మీ సేవా కేంద్రాలు, కామన్ సర్వీస్ సెంటర్లు, పోస్టాఫీసులు, స్మార్ట్ ఫోన్ ద్వారా కూడా రిజిస్టర్ చేసుకోవచ్చని కలెక్టర్ చెప్పారు. అధికారులు కార్మికులకు సహాయ, సహకారాలు అందజేయాలని, ఈ-శ్రమ్ ఆవశ్యకతపై విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ-శ్రమ్ లో చేరటం వల్ల కార్మికులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే వివిధ పథకాలు అందుతాయని, ఏదైనా ప్రమాదంలో శాశ్వత అంగవైకల్యం పొందితే రూ.1 లక్ష, మరణిస్తే రూ.2 లక్షల భీమా వర్తిస్తుందని కార్మిక శాఖ ఉప కమిషనర్ సునీత తెలిపారు.

**వెట్టిచాకిరీ నిర్మూలనకు కృషి చేయాలి**

జిల్లాలో వెట్టిచాకిరీ నిర్మూలనకు అధికారులు ప్రత్యేక కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కార్మికుల హక్కులను కాలరాయకూడదని, అలా చేస్తే చట్టరీత్యా నేరమని పేర్కొన్నారు. మానవ అక్రమ రవాణా, వెట్టచాకిరీకి పాల్పడే వారికి కఠిన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు. అనంతరం వివిధ శాఖల ఆధ్వర్యంలో కార్మిక శాఖకు చెల్లించాల్సిన బిల్డింగ్ సెస్ ఛార్జీలపై కలెక్టర్ సమీక్షించారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి ఉపయోగపడే సెస్ ను అన్ని విభాగాల అధికారులు నిర్ణీత సమయంలో సంబంధిత శాఖకు చెల్లించాలని ఆదేశించారు. సమావేశాల్లో భాగంగా ఈ-శ్రమ్, వెట్టిచాకిరీ నిర్మూలనపై అవగాహన కల్పిస్తూ పోస్టర్లను కలెక్టర్, ఇతర అధికారుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. సమావేశాల్లో వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు, ప్రభుత్వ, ప్రయివేటు సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై ప్రమాదాల నియంత్రణకు చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. బ్లాక్ స్పాట్స్ వద్ద డ్రోన్స్ తో ఇంజనీరింగ్ లోపాలను గుర్తించి, నియంత్రణ చర్యలు చేపట్టారు. జాతీయ రహదారికి ఇరువైపుల ఉన్న గ్రామాల వద్ద పాదచారులు రహదారి దాటే క్రమంలో ప్రమాదాలకు గురవుతున్నారని, ఆయా ప్రాంతాల్లో సెంటర్ డివైడర్ పై రైలింగ్ వేయాలన్నారు. ప్రమాదాల జరిగేందుకు కొన్ని ప్రాంతాల్లో లైటింగ్ సరిగ్గా లేకపోవడంగా గుర్తించి, ఆయా ప్రాంతాల్లో లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. అంతేకాకుండా, జాతీయ రహదారి, సర్వీసు రోడ్లు కనెక్ట్ అయ్యే ప్రాంతాల్లో సర్వీస్ రోడ్లపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారులపై ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు జిగ్ జాగ్ గా స్టాపర్స్ ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. నాతవలస టోల్ ప్లాజా వద్ద వాహనాల రాకపోకలను ఏవిధంగా పర్యవేక్షిస్తున్నారన్న విషయం గురించి సీసీ కెమెరాలను పరిశీలించారు. జాతీయ రహదారిపై ప్రమాదాలు జరిగినపుడు వాహనాల నంబర్లను గుర్తించే విధంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని టోల్ ప్లాజా అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు. జిల్లా ఎస్పీ వెంట విజయనగరం డీఎస్పీ ఎం.శ్రీనివాసరావు, ఎస్బి సిఐ ఏ.వి.లీలారావు, భోగాపురం రూరల్ సిఐ జి.రామకృష్ణ, ఎన్ హెచ్ ఏ మేనేజర్ రామస్వామి, డెంకాడ ఎస్సై సన్యాసి నాయుడు, పూసపాటి రేగ ఎస్సై ఐ.దుర్గా ప్రసాద్ మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొనారు.

## ముగిసిన వేణుగోపాలుడు చక్రస్నానం

కొత్తూరు ఫిబ్రవరి05 (మేజర్ న్యూస్ )

మండల పరిధి లో గల మెట్టూరు లో నిత్య పూజలు అందుకొంటున్న శ్రీ వేణుగోపాలుడు చక్రతీర్థ స్నానాలు ముగిసాయి. గ్రామంలో మూడు రోజులు పాటు జరిగిన స్వామి ఉత్సవాలు అత్యంత భక్తి శ్రద్ధలతో గ్రామస్తులు నిర్వహించారు. ఆలయ వార్షికోత్సం లో భాగంగా వేణుగోపాలస్వామీ, రుక్మిణీ, సత్యభామల కళ్యాణం భక్తి శ్రద్దలతో గ్రామస్తులు నిర్వహించారు.చివరి రోజున స్వామి వారి విగ్రహ మూర్తులను గ్రామంలోతిరువీధి నిర్వహించారు. గ్రామ సమీపంలో గలచెరువులో స్వామి వారి విగ్రహ మూర్థులకు చక్ర తీర్థస్నానం నిర్వహించారు. ఈ చక్ర తీర్థ కార్యక్రమానికిమెట్టూరు గ్రామస్తులే కాకుండా పరిసర ప్రాంతాలభక్తులు హాజరై స్నాన్న మాచరించారు.ఈ కార్యక్రమంకన్నుపండుగ వైభవోపేతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పుర పెద్దలు, మండల టిడిపి ప్రధానకార్యదర్శి గెడ్డవలస కమలాకరరావు, అన్నెపు పాండు రంగనాదం, అరుబోలు దశరద రావు, గేదెల చంద్రమౌళి ,బర్రి యతిరాజు తదితరులు పాల్గొన్నారు.





# తగ్గిన పోలమాంబ మారు జాతర ఆదాయం

- రథసప్తమి కారణంగా తగ్గిన భక్తుల సంఖ్య - గత ఏడాది కంటే మూడు లక్షల , 54 వేల రూపాయలు తగ్గిన ఆదాయం

- మూడవ జాతరకు భక్తుల సంఖ్య పెరిగే అవకాశాలు

మక్కువ, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్

శంబర శ్రీ పోలమాంబ అమ్మవారి జాతరలో భాగంగా మంగళవారం నాడు జరిగిన మారు జాతర ఆదాయం గత ఏడాది కంటే ఈ ఏడాది స్వల్పంగా తగ్గింది. మంగళవారం నాడు రథసప్తమి కారణంగా , మారు జాతరకు వచ్చే భక్తుల సంఖ్య తగ్గడంతో గత ఏడాది కంటే ఆదాయం స్వల్పంగా తగ్గిందని ఆలయ అధికారులు తెలిపారు. గత ఏడాది మారు జాతర గాను తొమ్మిది లక్షల, 18 వేల 751 రూపాయలు ఆదాయం వచ్చింది. ఈ ఏడాది ఐదు లక్షల, 64 వేల 56 రూపాయలు ఆదాయం రాయడం విశేషం. ఈ మేరకు వంద రూపాయలు శీఘ్ర దర్శనం టికెట్ ద్వారా గత ఏడాది నాలుగు లక్షల, తొమ్మిది వందల రూపాయలు ఆదాయము రాగా, ఈ ఏడాది కేవలం లక్ష, 83 వేల తొమ్మిది వందల రూపాయలు మాత్రమే ఆదాయం వచ్చింది. ప్రత్యేక దర్శనం 20 రూపాయల టికెట్ ద్వారా గత ఏడాది లక్ష నలభై మూడు వేల 640 రూపాయలు ఆదాయము రాగా, ఈ ఏడాది 74 వేల 500 రూపాయలు మాత్రమే ఆదాయం వచ్చింది. కేశఖండన 40 రూపాయల టికెట్ ద్వారా గత ఏడాది 12 వేల 160 రూపాయలు ఆదాయము రాగ , ఈ ఏడాది 15 వేల 200 రూపాయలు ఆదాయం వచ్చింది.(కేశఖండన ద్వారా స్వల్పంగా ఆదాయం పెరిగింది.) అలాగే మహా అన్నదానానికి విరాళాలు గత ఏడాది లక్ష , మూడు వేల 71 రూపాయిలు రాగా , ఈ ఏడాది లక్ష , రెండు వేల 626 ఆదాయం వచ్చింది. లడ్డు ప్రసాదాలు 15 రూపాయలు అమ్మకం ద్వారా గత ఏడాది లక్ష , 60 వేల , 20 రూపాయలు రాగా , ఏడాది లక్ష , 17వేల రూపాయల 990 రూపాయలు ఆదాయం వచ్చింది. పులిహోర ప్రసాదం 10 రూపాయలు అమ్మకాల ద్వారా గత ఏడాది 98 వేల 960 రూపాయలు ఆదాయం రాగ , ఈ ఏడాది 69 వేల 840 రూపాయలు ఆదాయం వచ్చింది. వెరసి గత ఏడాది కంటే ఈ ఏడాది మారు జాతరకు మూడు లక్షల 54 వేల , 695 రూపాయలు ఆదాయం తగ్గింది. దీనికి ప్రధాన కారణము మారు జాతర మంగళవారంనాడు పవిత్ర రథసప్తమి కారణంగా భక్తులు సంఖ్య స్వల్పంగా తగ్గిందని స్పష్టమవుతుంది. రానున్న మంగళవారం జరగనున్న మూడవ జాతరకు భక్తుల సంఖ్య పెరిగే అవకాశాలు ఉన్నాయి.



# నూతన ఒరవడికి శ్రీకారం చుట్టిన సిరిపురం

- కేంద్ర, రాష్ట్ర మంత్రులు, శాసన సభ్యులను కలసిన తేజేశ్వరరావు
- జిల్లా కలెక్టర్, యస్ పి, జిల్లా అధికార యంత్రాంగాన్ని కలసి సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి.
- బీజేపీ అధ్యక్షులుగా ఎంపికైన తర్వాత పార్టీ అభివృద్ధికి కృషి
- జిల్లా కేంద్రం నుండి బూత్ కమిటీ అధ్యక్షులతో నేరుగా టెలీ కాన్ఫెరెన్స్ లో మాట్లాడేందుకు అన్ లైన్ ఏర్పాట్లు
- కూటమి ప్రభుత్వంలో నామినేటెడ్ పోస్టులకై బీజేపీ వాటాకు కృషి





కొత్తూరు, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్

శ్రీకాకుళం జిల్లా లో భారతీయ జనతా పార్టీ కి నూతన అధ్యక్షులు గాఎన్నికైన సిరిపురం తేజేశ్వరరావు, నూతన ఒరవడి కిశ్రీకారం చుట్టారు.సుమారు పదినెలలు కాలంలో పాతపట్నం నియోజకవర్గం వర్గ రాజకీయాల లో జరిగిన అనూహ్య పరిణామాల మధ్య సిరిపురం తేజేశ్వరరావు భారతీయ జనతా పార్టీలో చేరిన తర్వాత ఆయన్ని కేంద్ర నాయకత్వంజిల్లా అధ్యక్షులుగా ఎంపిక చేయడం గమనార్హం.పార్టీలో క్రియాశీలక సభ్యులు గా చేరి ఆరు సంవత్సరాలు పార్టీ కి సేవలు అందించిన వ్యక్తి జిల్లా అధ్యక్షులు నిమించాలన్న నిబంధన ఉంది. ఐతే అధ్యక్షుని ఎంపీక విషయంలో ప్రస్తుతం ఉన్న నిబంధన కేంద్ర నాయకత్వం సిరిపురం విషయం లో సడలించడం గమనార్హం. పార్టీ సభ్యత్వ విషయంలో సిరిపురం తన సత్తా చాటారు. క్రియాశీల సభ్యత్వ నమోదులో జిల్లా లో ప్రథమ స్థానం, సాధారణ సభ్యత్వ నమోదు ద్వితీయ స్థానం లో నిలిచేందుకు అరవిల కృషి చేశారు. ఈ రెండింటి లో రాష్ట్ర స్థాయిలో పదిహేనవ స్థానం లో పాతపట్నం ఉన్నట్లు తెలిసింది. బీజేపీ అధ్యక్షునిగా సిరిపురం ఎంపికైన తర్వాత నూతన ఒరవడి కి శ్రీకారం చుట్టారు. మొట్టమొదటి సారిగా జిల్లా కలెక్టర్ , యస్ పి, లను కలశారు.తమ పార్టీ నాయకులు సమస్యల పరిష్కారం కోసం వచ్చినప్పుడు సానుకూలంగా స్పందించి పరిష్కరించాలని సిరిపురం తెజేశ్వరరావు కోరారు అదేవిధంగా జిల్లా స్థాయి అధికారులని కలసి విజ్ఞప్తి చేశారు. ఇది ఇలా ఉండగా కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు, తోసహ జిల్లా శాసన సభ్యులను మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కూటమి ధర్మాన్ని పాటించి తమకు నామినేటెడ్ పోస్టుల లో రావాల్సిన వాటా ఆయా నియోజక వర్గా ల్లో బీజేపీ అవకాశం ఇవ్వాలని కోరడం విశేషం. జిల్లా స్థాయిలో పార్టీ అభివృద్ధి లో భాగంగా బూత్ కమిటీ కన్వీనర్ తో నేరుగా మాట్లాడేందుకు టెలికాన్ఫెరెన్స్ వ్యవస్థ అమలుకు చర్యలకు శ్రీకారం చుట్టారు. ఇందు కోసం ఇప్పుడున్న జిల్లా కార్యాలయ భవనం కాకుండా,అన్ని హంగులుతో కూడిన భవనం ఏర్పాటు చేయనున్నట్లు విశ్వాస నీయ సమాచారం. ఎన్నికల తర్వాత పాతపట్నం ఎమ్మెల్యే గోవిందరావు, సిరిపురం తెజేశ్వరరావు మధ్య తత్సంబంధాలు అంతంత మాత్రంగా ఉండేవని పార్టీ వర్గాల సమా చారం. ఐతే సిరిపురం అధ్యక్షులుగా ఎంపికైన తర్వాత కూటమి ధర్మాన్ని పాటిస్తూ గోవిందరావు దగ్గరకు వెళ్లి ఆయన్ని మర్యాద పూర్వకం కలుసుకొని ఒకరికొకరు మాట్లాడుకోవడం విశేషం.

## పాఠశాలల పరిశుభ్రత - మీ బాధ్యత

### ఆయాల సమావేశంలో ఎం.ఈ.ఓ

తెర్లాం జనవరి 5, మేజర్‌న్యూస్



పాఠశాలలు మరుగుదొడ్లు పరిశుభ్రత పాటించడం అయాల విధి నిర్వహణ లో భాగమని అది మీ బాధ్యత గా గుర్తించాలని మండల విద్యా శాఖాధికారి జె. త్రినాథ్ రావు ఆదేశించారు. బుధవారం మండల రిసోర్స్ సెంటర్ లో పాఠశాలల ఆయాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల ల పరిశుభ్రత మీ ధేయం గా భావించి విధులు చేపట్టాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన పనిముట్లు పరికరాలను వినియోంచి పాఠశాలలను ఆదర్శవంతంగా తీర్చి దిద్దాలని జిల్లా లో తెర్లాం మండల పరిశుభ్రతలో ప్రథం స్థానం పొందేలా విధులు చేపట్టాలన్నారు. కాగా అధికారులు పర్యవేక్షణకు వచ్చినపుడు పాఠశాలల పరిశుభ్రత పై పిర్యాదు వస్తె చర్యలు తప్పవని హెచ్చరించారు.అందుకు ప్రతీ ఒక్కరూ పరిశుభ్రత పై నే దృష్టి సారించాలని సూచించారు. కార్య క్రమంలో ఆయనతో పాటు ఎం. ఈ.వో -2 ఆర్.పాపారావు స్థానిక జెడ్ పి ఉన్నత పాఠశాల ఇంచార్జీ ఉపాధ్యాయులు ఆయాలు ఉన్నారు.

## మృతి చెందిన కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ డిప్యూటీ సీఎం కృష్ణ దాస్

సారవకోట, ఫిబ్రవరి 5, మేజర్ న్యూస్:

సారవకోట మండలంలో ఇటీవల మృతి చెందిన చిన్న గుజ్జువాడ గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు కొండాల విశ్వనాథం కిడిమి గ్రామం కు చెందిన రక్తం అప్పారావు కుటుంబ సభ్యులను బుధవారం పరామర్శించారు అన్నపురం గ్రామానికి చెందిన ఎడ్ల అసరయ్య అనారోగ్యంతో బాధపడుతున్నారు ప్రస్తుతం ఈయన సారవకోట మండల వైస్ ఎంపీపీ 2 ఈయన కుటుంబ సభ్యులను కలసి ఆరోగ్య పరిస్థితులపై అడిగి తెలుసుకున్నారు ఈ పరామర్శ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ సీఎం జిల్లా వైఎస్ఆర్ సీపీ పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణ దాస్ తో పాటు వైయస్సార్సీపి పార్టీ మండల అధ్యక్షులు వరుడు వంశీకృష్ణ వైస్ ఎంపీపీ గునుపురం రామారావు మాజీ పిఏసిఎస్ అధ్యక్షులు గెల్లంకి వెంకట్రావు డీఎల్డీఏ చైర్మన్ నక్క తులసీదాసు సర్పంచులు కృష్ణారావు గద్దిబోయిన గోవిందా ధర్మాన రామకృష్ణ కొండల బాబురావు కోరుకొండ శంకర్ బాబు గొర్లి ఢిల్లీ రావు జిల్లా ప్రధాన కార్యదర్శి యాల శ్యాంసుందర్రావు పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## హైవేపై ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి



పూసపాటిరేగ, ఫిబ్రవరి 5, మేజర్ న్యూస్:

జాతీయ రహదారిపై జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా పోలీస్ సూపరిండెంట్ వకుల్ జిందాల్ స్పష్టం చేశారు. భోగాపురం సర్కిల్ పరిధిలో ఉన్న పూసపాటిరేగ, భోగాపురం, డెంకాడ పోలీస్ స్టేషన్లో ఆధీనంలో ఉన్న జాతీయ రహదారులను ఆ రహదారుల ప్రదేశాల్లో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను ఎస్పీ వకుల్ జిందాల్ అణువణువునా బుధవారం పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న పోలీస్ క్వార్టర్స్ కు చెందిన స్థలం ఆక్రమితం కావడంతో ఆ స్థలాన్ని చదువు చేసి ఫెన్సింగ్ వేయడంతో ఆ స్థలానికి ఎస్పీ వకుల్ జిందాల్ ప్రారంభోత్సవం చేశారు.. అనంతరం ఎస్పీ వకుల్ జిందాల్ విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల కాలంలో రహదారు ప్రమాదాలు జరుగుతుండడంతో వాటి నివారణకు ప్రత్యేక దృష్టి సారించినట్లు ఈ సందర్భంగా ఎస్పీ విలేకరులకు తెలిపారు.ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించడం జరిగిందని మూడు స్టేషన్ల పరిధిలో 16 స్పాట్లను గుర్తించి హైవే సర్వీస్ రోడ్ల ఎంట్రన్స్ లలో జిగ్జాగ్లను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. లైటింగ్ లు తక్కువగా ఉన్న ప్రదేశాల్లో డివైడర్లు ఏర్పాటు చేసే విధంగా చొరవ తీసుకుంటామన్నారు జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న గ్రామాల్లో రైలింగ్లను ఏర్పాటు చేయనున్నట్లు స్పష్టం చేశారు.. గత ఏడాది 2024 రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని పూర్తిస్థాయిలో ప్రమాదాల నివారణకు పూర్తిగా చర్యలు తీసుకోవడమే లక్ష్యంగా ఈ నిర్ణయాలను తీసుకుంటున్నప్పుడు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాసరావు, పూసపాటిరేగ రూరల్ సిఐ రామకృష్ణ, స్పెషల్ బ్రాంచ్ సిఐ లీలారావు, పూసపాటిరేగ, డెంకాడ ఎస్ఐలు దుర్గాప్రసాద్, సన్యాసినాయుడులు పాల్గొన్నారు.



## సామాజిక కార్యక్రమాల్లో బామిడి



కొత్తూరు, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్

కొత్తూరు మండలం ఒంద్రుజోల గ్రామానికి చెందిన బామిడి రాజు పలు సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటూ పేద బడుగు ప్రజలకు ఆపన్న హస్తం అందిందిస్తూ తను సహాయ సహకారాలు అందిస్తూ పేద ప్రజలు మన్ననలు పొందుతున్నారు. కొత్తూరు మండలం ఒంద్రుజోలగ్రామానికి చెందిన బామిడి రాజు కొన్నేళ్ల క్రిందట హైదరాబాద్ వెళ్ళిపోయాడు. ఆ తర్వాత రియల్ఎస్టేట్ రంగంలో స్థిరపడి తన పుట్టిన ఊరు వచ్చిపలు సామాజిక కార్యక్రమాలు చేస్తున్నారు. ఆయనతన తండ్రి నివాసం ఉంటున్న ఒంద్రుజోల లో బిసి కాలనీ లో నివాసముంటున్న గంధవరం జయమ్మ కుకూలి చేసుకొని జీవనం సాగిస్తోంది. ఇటీవల జయమ్మ కుమార్తె కు వివాహం నిశ్చయం జరిగిందనే విషయం తెలుసుకొని ఉడతా భక్తి గా కొంత నగదుసహాయం చేశారు. ఐతే ఇటీవల ఇదే గ్రామంలోఎటువంటి ఆసరా లేని నిరుపేదలకు నిత్యావసరసరకులు అందజేసి తన ఉదారత చాటుకొన్నారు. రాజు చేస్తున్న సామాజిక కార్యక్రమాలకు గ్రామస్తులు పలువురు నేతలు అభినందిస్తున్నారు.ఈ కార్యక్రమం లో రేగాన తిరుపతి రావు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రముఖ జ్యోతిష్య శిరోమణి వేమకోటి శర్మకు పురస్కార ప్రదానం

### స్వామి వివేకానంద ఇండియన్ ఐకాన్ పురస్కార మహోత్సవం




తెర్లాం, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్

ప్రముఖ జ్యోతిష్య శిరోమణి వేమకోటి సుబ్బలక్ష్మి నరసింహ శర్మ కి స్వామి వివేకానంద ఇండియన్ పురస్కారాన్ని ప్రధానం చేశారు ఈనెల రెండవ తేదీన విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో తెలుగు వెలుగు సాహితీ వేదిక ఆడిటోరియంలో జరిగిన స్వామి వివేకానంద ఇండియన్ ఐకాన్ పురస్కార్ జయంతి మహోత్సవం 2025 సందర్భంగా ఈ పురస్కారాన్ని అందజేశారు. ప్రముఖ రాజకీయ దురంధరుడు మాజీ ఎమ్మెల్సీ స్పీకర్ మండల బుద్ధ ప్రసాద్ చేతుల మీదుగా ఈ అవార్డును వేమకోటి సుబ్బలక్ష్మి నరసింహ శర్మ పలువురు పండిత పామరుల మధ్య అందుకున్నారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతలు సాధించినందుకు పండితు శిరోమణులు సాహితీవేత్తలు పలువురు అతనిని ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ మండలి బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచంలో అన్నిటికన్నా జ్యోతిష్యం మి న్న అలాంటి జ్యోతిష్యాన్ని పదిమందికి చవిచూపి ప్రశంసలు అందుకుంటున్న వేమకోటి సుబ్బ లక్ష్మీ నరసింహ శర్మ ధన్యజీవిగా పేర్కొన్నారు. అంతటి మహత్తరమైన వ్యక్తికి నా చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని అందించడం నేను ఎన్నో జన్మల చేసుకున్న పుణ్యఫలంగా భావిస్తున్నానని కొనియాడారు.. అదేవిధంగా పలువురు పండితులు సాహిత్య వేత్తలు కవులు కళాకారులు పూలమాలతో ఘనంగా సన్మానించి సత్కరించారు. అనంతరం సన్మాన గ్రహీత వేమకోటి సుబ్బలక్ష్మి నరసింహ శర్మ మాట్లాడుతూ నేను ఎన్నో జన్మల పుణ్యఫలంగా నా తల్లిదండ్రుల దీవెనలతో ఈరోజు ఈ అవార్డును మాజీ ఎమ్మెల్యే ఎమ్మెల్సీ మండల బుద్ధ ప్రసాద్ చేతుల మీదుగా అందుకోవడం జీవితంలో మరిచిపోలేని సంఘటనగా తన భావిస్తున్నానని సబికుల హర్ష ధ్వానాల మధ్య తెలియజేసుకున్నారు. అదేవిధంగా ఈనాటి పురస్కారాన్ని అందించిన తెలుగు వెలుగు సాహితీ సంస్థకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రముఖులు పండితులు సాహితీ వేత్తలు కవులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## పాలు పాఠశాలను పరిశీలించిన ఎంఈఓ 2

సారవకోట, ఫిబ్రవరి 5, మేజర్ న్యూస్:

సారవకోట మండలంలో కోరునాధపురం పంచాయతీ బంజీరు పేట మర్రిపాడు వాంద్రాయి పంచాయతీ సవర బెజ్జి పాఠశాలలో ఎంఈఓ 2 కే భూలక్ష్మి సందర్శించారు ఎక్కడ మీకు క్లియర్ ఫలితాలు మధ్యాహ్న భోజన పథకం పాఠశాల ఆవరణ పరిశుభ్రత సౌకర్యాలు పట్ల తని ఖీలు నిర్వహించారు.



## కళాకారులు సమాజాన్ని చైతన్య పరుస్తారు

### -గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రొంగలి పోతన్న



**విజయనగరం టౌన్, ఫిబ్రవరి 5( మేజర్ న్యూస్ ) :**

కళాకారులు సమాజాన్ని చైతన్య పరుస్తారని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రొంగలి పోతన్న అన్నారు. ఎన్నో ఉద్యమాలకు ఊపిరి పోసింది కళాకారులేనని పేర్కొన్నారు. ప్రజా కళాకారులు డాక్టర్ గరికపాటి రాజారావు,పద్మశ్రీ షేక్ నాజర్ జయంతి సందర్భంగా బుధవారం నవ్యాంధ్ర ప్రజా గ్రంథాలయంలో కళాకారుల సత్కార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రొంగలి పోతన్న మాట్లాడుతూ కళాకారులు తమ ప్రదర్శనల ద్వారా సమాజానికి అవసరమైన మంచి సందేశాలను తెలియజేస్తారని స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాల ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేయడంలో కళాకారులు పాత్ర ఎంతో కీలకంగా ఉంటుందని అన్నారు. జానపద కళాకారుల జిల్లా అధ్యక్షుడు పి.షణ్ముఖరావు మాట్లాడుతూ మానవుల జీవితంలో కలలకు ఎంతో ప్రాధాన్యత ఉందని,మనిషి జీవితం ఆటపాటలతో ముడిపడి ఉందని పేర్కొన్నారు. ఆట,పాట, మాటల ద్వారా కళాకారులు సమాజాన్ని ఉత్తేజ పరుస్తారని తెలిపారు. ప్రజా కళాకారులు డాక్టర్ గరికిపాటి రాజారావు, పద్మశ్రీ షేక్ నాజర్ జయంతి సందర్భంగా వారిని స్మరించుకుంటూ కళాకారులను సత్కరించడం జరిగిందని ఆయన తెలిపారు. అనంతరం 15 మంది సభ్యులతో కూడిన జిల్లా నవ్యాంధ్ర ప్రజా మండలి కమిటీని ప్రకటించారు. ఈ కమిటీ జిల్లా అధ్యక్షులుగా గండ్రేటి శ్రీను (డప్పు శ్రీను), కార్యదర్శిగా మన్నెపురి అప్పలనాయుడు ఎంపిక చేశారు.

## శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి వార్షికోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు.

**విశాఖపట్నం ఫిబ్రవరి 5**



పూర్ణామార్కెట్ సమీపంలోని శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి వార్షిక జాతరోత్సవ వేడుకలకు విస్తృతమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి పి. శ్రీలేఖ చెప్పారు. బుధవారం దేవస్థానంలో జరిగిన కో-ఆర్డినేషన్ కమిటీ సమావేశంలో ఆర్డీఓ మాట్లాడుతూ ఈనెల 25 నుండి మూడు రోజులు పాటు శ్రీ అమ్మవారి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తామని ఇందుకు సంబంధించి అన్ని ప్రభుత్వ విభాగాలు సమన్వయంతో పని చేస్తాయని తెలియజేశారు. భక్తులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా దేవాదాయ శాఖ, పోలీస్, జీవీఎంసీ సిబ్బంది తగు సహకారం అందివ్వాలని ఆదేశించారు. ప్రతిరోజు పారిశుధ్య పరిస్థితులను మెరుగుపరచాలని,త్రాగునీటి సరఫరా చేయాలని జీవీఎంసీ అధికారులను సూచించారు. భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పైలా శేఖర్ బాబు మాట్లాడుతూ ఈనెల 25న శ్రీ దుర్గా అమ్మవారి తొలేళ్ళ ఉత్సవాన్ని, 26న మహాశివరాత్రి పర్వదిన వేడుకలను, 27న శ్రీ అమ్మవారి జాతర ఉత్సవాన్ని నేత్ర పరంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. ముఖ్యంగా శూలాల పండుగ, అగ్నిగుండాలు తొక్కుట, సాంస్కృతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తామని తెలియజేశారు,జీవీఎంసీ,పోలీస్ విద్యుత్,ఇతర ప్రభుత్వ రంగ శాఖలు,స్వచ్ఛంద సేవా సంస్థల సహకారంతో శ్రీ దుర్గాలమ్మ అమ్మవారిని ఉత్సవాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. దేవాదాయశాఖ జిల్లా సహాయ కమిషనర్ అన్నపూర్ణ మాట్లాడుతూ శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఉత్సవాలను ఎటువంటి లోటు పాట్లు లేకుండా నిర్వహిస్తామని చెప్పారు. భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తామని పేర్కొన్నారు .ఈ కో-ఆర్డినేషన్ కమిటీ సమావేశంలో జీవీఎంసీ జోనల్ కమిషనర్ మల్లు నాయుడు, డీఈఈ ఏ.వెంకటేశ్వరరావు, ట్రాఫిక్ ఎస్ఐలు డి. విశ్వనాథం, కె. శ్రీలక్ష్మి,లాండ్ అండ్ ఆర్డర్ ఎస్ఐలు కే.శ్రీనివాసరావు, ఎస్. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులకు అన్ని ఏర్పాట్లు చేయండి:రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు సీతారాం



**విశాఖపట్నం ఫిబ్రవరి 05, మేజర్ న్యూస్ :**

వచ్చే నెల 17 నుండి 31 వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి వార్షిక పరీక్షలు జరగనున్నాయి,దీనిలో భాగంగా విశాఖ జిల్లాలో ఈ పరీక్షల్లో హాజరుకానున్న విద్యార్థులకు ఎటువంటి సౌకర్యవంతమైన ఏర్పాట్లు చేస్తున్నారో తెలుసుకునేందుకు జిల్లా విద్యాశాఖాధికారులతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం బుధవారం చినగదిలిలో గల జిల్లా విద్యాధికారి కార్యాలయంలో భేటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి ఎన్.ప్రేమ్ కుమార్,ఉప విద్యాశాఖాధికారి ఏ.సోమేశ్వరరావులు పాల్గొన్నారు. ఈ భేటీలో రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు సీతారాం జిల్లా వ్యాప్తంగా ఈ విద్యాసంవత్సరంలో హాజరవుతున్న విద్యార్థుల సంఖ్య ఎంత,వీరిలో బాలికలు,బాలురు ఎంతమంది,ఎన్ని ప్రభుత్వ పాఠశాలలు,ఎన్ని ప్రైవేటు పాఠశాలలు కేటాయించారు,సంపూర్ణ సదుపాయాల ఏర్పాటులో భాగంగా త్రాగు నీటి సదుపాయం, చక్కని వెలుతురు,పరిశ్రుభ్రవంతమైన మరుగు దొడ్లు,ఫ్యాన్లు,సరిపడినన్ని బెంచ్ లు,కుర్చీలు ఏర్పాటు చేసేలా సంభందిత పాఠశాలల యాజమాన్యాలతో సమావేశం నిర్వహించారా,పరీక్షలు జరగనున్న కేంద్రాల పరిధిలో విద్యుత్ పవర్ కట్ సమస్యలు లేకుండా ఎట్టి పరిస్థితుల్లోనూ సాంకేతిక ఇబ్బందులు లేకుండా సంభందిత శాఖాధికారుల దృష్టికి తెచ్చారా,అలాగే మారుమూల ప్రాంతాల్లోని పాఠశాలల్లో పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు రవాణా ఇబ్బందులు తలెత్తకుండా విరివిగా బస్ లు ఏర్పాటు చేసేలా ఆర్టీసీ అధికారులకు ముందస్తు ప్రణాళికలు అందజేశారా,ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పోలీసు శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చారా, పరీక్ష కేంద్రాల ప్రాంగణాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసేలా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారితో సంప్రదింపులు జరిపారా,తదితర అంశాలపై సుదీర్ఘంగా అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా సీతారాం మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణ,వారి సంక్షేమంలో భాగంగా ఈ వార్షిక పరీక్షల్లో వసతులు లేమి,ట్రాఫిక్ నిబంధనల ఇక్కట్లు,అనారోగ్య సమస్యలు,రోడ్ రవాణా ఇబ్బందులతో ఏ ఒక్క విద్యార్థి పరీక్షలను కోల్పోకుండా పూర్తి ఏర్పాట్లు చేయాలని సూచించారు. జిల్లా విద్యాశాఖాధికారి ఎన్.ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 106 ప్రభుత్వ పాఠశాలలు,448 ప్రైవేటు పాఠశాలల నుండి విద్యార్థిని, విద్యార్థులు మొత్తం 28515 హాజరవుతున్నారని,వీరిలో 15089 మంది బాలురు,13426 మంది బాలికలు హాజరవుతున్నారని వివరించారు,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సూచనలు,ఆదేశాలు అమలులో భాగంగా అన్ని పరీక్ష కేంద్రాల వద్ద సంపూర్ణ ఏర్పాట్లు జరిగేలా ప్రణాళికాయుత చర్యలతో పాటు అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో పరీక్షలను విజయవంతంగా ముగిస్తామని ఆయన చెప్పారు

## ఉత్తరాంధ్ర ప్రజల ఆకాంక్ష నెరవేరింది - ఎంపీ శ్రీభరత్

### -ఇది కూటమి ప్రభుత్వం మరో విజయం - ఎంపీ శ్రీభరత్

### -విశాఖ రైల్వే అభివృద్ధికి చారిత్రాత్మక ముందడుగు - ఎంపీ శ్రీభరత్

### -విశాఖపట్నం రైల్వే అభివృద్ధికి సరికొత్త దిశ రానుంది - ఎంపీ శ్రీభరత్



**విశాఖపట్నం ఫిబ్రవరి 05, మేజర్ న్యూస్ :**

కేంద్ర ఎన్డీయే ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయంతో వాల్తేరు రైల్వే డివిజన్‌ను కొనసాగిస్తూ, విశాఖపట్నం డివిజన్‌గా పునర్విభజన చేయాలని రైల్వే బోర్డు అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయం ఉత్తరాంధ్ర ప్రజల దీర్ఘకాలిక ఆకాంక్షను సాకారం చేయడమే కాకుండా, రైల్వే ఉద్యోగుల్లో నెలకొన్న అనిశ్చితిని కూడా తొలగించింది. విశాఖ రైల్వే అభివృద్ధికి చారిత్రాత్మక ముందడుగులి132 సంవత్సరాల ఘన చరిత్ర కలిగిన వాల్తేరు డివిజన్‌ను కొనసాగిస్తూ, దానిని “విశాఖపట్నం డివిజన్” గా పునర్నామకరణం చేయాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హర్షణీయం అని విశాఖపట్నం ఎంపీ శ్రీభరత్ గారు పేర్కొన్నారు. విశాఖ ప్రజల ఆకాంక్షలకు గౌరవం తెలిపే ఈ చారిత్రాత్మక నిర్ణయం నగర అభివృద్ధికి కీలక మైలురాయిగా నిలవనుంది. దక్షిణ కోస్తా రైల్వే జోన్ %-% నాలుగు ప్రధాన డివిజన్లు విశాఖపట్నం ప్రధాన కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్‌లో నాలుగు డివిజన్లు ఏర్పాటు చేయనున్నాయి. వీటిలో: విశాఖపట్నం డివిజన్ విజయవాడ డివిజన్ గుంటూరు డివిజన్ఏ గుంతకల్ డివిజన్ ఈ నాలుగు డివిజన్లతో విశాఖపట్నం రైల్వే వ్యవస్థ మరింత బలోపేతం అవ్వడంతో పాటు, మెరుగైన మౌలిక వసతులు, సులభతర రవాణా సేవలు అందుబాటులోకి రానున్నాయి అని ఎంపీ శ్రీభరత్ గారు వివరించారు. విశాఖపట్నం రైల్వే అభివృద్ధికి కొత్త దిశ విశాఖపట్నం డివిజన్ ఏర్పాటుతో రైల్వే మౌలిక వసతులు మరింత అభివృద్ధి చెందనున్నాయి. కొత్త రైల్వే ప్రాజెక్టులకు కేంద్రం నుంచి మరింత మద్దతు లభించే అవకాశం ఉండడంతో విశాఖపట్నం దక్షిణ కోస్తా రైల్వే జోన్‌కు హబ్‌గా మారనుంది. రైల్వే ప్రాజెక్టుల వేగవంతమైన అమలు, కొత్త రైళ్ల ప్రవేశం, ఆధునీకీకరణ ప్రణాళికలు, మెరుగైన ప్రయాణ అనుభవానికి ఇదొక కీలక పరిణామం అని ఎంపీ శ్రీభరత్ గారు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారికి, రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ గారికి మరియు సిఎం నారా చంద్రబాబు నాయుడు గారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు..

## సింగిల్‌విండో ద్వారా పరిశ్రమలకు త్వరగా అనుమతులు

### -జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్

**విజయనగరం, ఫిబ్రవరి 05, మేజర్ న్యూస్ :**



జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల ఆధ్వర్యంలో పరిశ్రమల ఏర్పాటుకు అనుకూల వాతావరణాన్ని ఏర్పాటు చేయడంలో భాగంగా సింగిల్ విండో విధానంలో వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా పరిశ్రమలకు త్వరగా అనుమతులు మంజూరు చేసేలా చర్యలు చేపడతామని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ చెప్పారు. ఇకపై ప్రతినెలా 5వ తేదీన పరిశ్రమల, ఎగుమతుల ప్రోత్సహక మండలి సమావేశం నిర్వహించి త్వరగా అనుమతులు వచ్చేలా చూస్తామన్నారు. జిల్లా పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక మండలి సమావేశం జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ అధ్యక్షతన బుధవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఆరు నెలల కాలంలో సింగిల్‌విండో విధానంలో 221 పరిశ్రమల ఏర్పాటుకు దరఖాస్తులు అందగా 195 పరిశ్రమల ఏర్పాటుకు అనుమతులు మంజూరు చేయడం జరిగిందన్నారు. కాలుష్య నియంత్రణ మండలి వద్ద అధికంగా పెండింగ్ వున్నందున త్వరగా పరిష్కరించాలని ఇ.ఇ.ని ఆదేశించారు. పి.ఎం.విశ్వకర్మ పథకం పథకం కింద 65,908 దరఖాస్తుల్లో 5852 యూనిట్ల ఏర్పాటుకు ఆమోదం తెలపడంపై కలెక్టర్ ఆరా తీశారు. వివిధ స్థాయిల్లో 41,514 దరఖాస్తులు ఎవరి వద్ద ఎందుకు పెండింగ్ వున్నదీ తనకు నివేదించాలని పరిశ్రమల శాఖ అధికారులను ఆదేశించారు. యూనిట్లు మంజూరైన వారికి ఎలాంటి శిక్షణ అందిస్తున్నదీ తెలుసుకున్నారు. చిన్న పరిశ్రమలపై జరుగుతున్న సర్వేపై కలెక్టర్ సమీక్షించారు. ఎం.ఎస్.ఎం.ఇ. సర్వే వేగవంతం చేయాలని మునిసిపల్ కమిషనర్లను ఆదేశించారు. ఇందులో సమస్యలు ఏమైనా వుంటే తన దృష్టికి తీసుకురావాలని చెప్పారు. బొబ్బిలి గ్రోత్ సెంటర్‌లో పరిశ్రమల ఏర్పాటుకు స్థలాల కేటాయింపు పొందిన సంస్థలు పరిశ్రమల ఏర్పాటుకు ఇచ్చిన గడువు తీరిపోవడంతో కొంత అదనపు సమయం ఇవ్వాలని చేసిన అభ్యర్ధన మేరకు ఏడు పరిశ్రమలకు ఏడాది వరకు సమయం ఇస్తూ ప్రోత్సాహక మండలి సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఆయా ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ప్రభుత్వ పరంగా ఏదైనా సహాయ సహకారాలు అవసరమైతే అందించి ఆయా యూనిట్లు ఏర్పాటయ్యేలా చర్యలు చేపట్టాలని పరిశ్రమల శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఐదు పరిశ్రమలు తాము ఒప్పందంలో పేర్కొన్న ఉత్పత్తులకు బదులుగా వేరొక ఉత్పత్తుల తయారీకి దరఖాస్తు చేసుకోగా ఆ ప్రతిపాదనలకు ఆమోదం తెలుపుతూ సమావేశంలో నిర్ణయించారు. గ్రోత్ సెంటరులో ఏర్పాటవుతున్న పరిశ్రమల్లో ఒప్పందంలో హామీ ఇచ్చిన మేరకు ప్రభుత్వం కేటాయించిన భూమికి తగిన నిష్పత్తిలో ఉద్యోగాలు కల్పిస్తున్నదీ లేనిదీ ఆరా తీయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎంత పెట్టుబడికి ఎన్ని ఉద్యోగాలు కల్పించవచ్చే నిబంధనలు వున్నాయని ఆ ప్రకారమే సంస్థలు ఉద్యోగాలు కల్పించాల్సి వుందన్నారు. జిల్లా స్థాయి కమిటీలో సభ్యులుగా వున్న పలువురు జిల్లా స్థాయి అధికారులు సమావేశానికి హాజరుకాకపోవడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తంచేశారు. సమావేశానికి హాజరుకాలేని అధికారులు ఇకపై ముందస్తు అనుమతి పొందాల్సి వుంటుందన్నారు. సమావేశంలో జిల్లా పరిశ్రమల ఇన్‌ఛార్జి అధికారి మదుసూధన్ రెడ్డి, ఏపిఐఐసి జోనల్ మేనేజర్ మురళీమోహనరావు, కాలుష్య నియంత్రణమండలి ఇ.ఇ. సరిత, డి.ఆర్.డి.ఏ. ప్రాజెక్టు డైరక్టర్ కళ్యాణచక్రవర్తి, ఉద్యానశాఖ డి.డి. జమదగ్ని, డిప్యూటీ కలెక్టర్ జోసెఫ్, మత్స్యశాఖ డి.డి. నిర్మలాకుమారి, చేనేతజౌళి ఏ.డి. మురళీకృష్ణ, మార్కెటింగ్ ఏ.డి. బి.రవికిరణ్, మునిసిపల్ కమిషనర్ నల్లనయ్య, భూగర్భ జలశాఖ డి.డి. దుర్గాప్రసాద్, బిసి కార్పొరేషన్ ఇ.డి. పెంటోజీ, జిల్లా రిజిస్ట్రార్, మెప్మా పిడి తదితరులు పాల్గొన్నారు.

## రఘు వర్మ కు మొదటి ప్రాధాన్యత ఓటునిచ్చి ఎమ్మెల్సీగా గెలిపించాలి

**బాడంగి, ఫిబ్రవరి 5, మేజర్ న్యూస్:**



శ్రీకాకుళం విజయనగరం విశాఖపట్నం ఉపాధ్యాయ నియోజకవర్గము నుండి శాసన మండలి కి పోటీ చేయుచున్న పాకలపాటి రఘువర్మకు మీ మొదటి ప్రాధాన్యత ఓటునిచ్చి గెలిపించాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చెన్నుపాటి మంజుల అన్నారు బుధవారం బాడంగి హైస్కూల్లో విరామ సమయంలో పాఠశాల ఉపాధ్యాయులతో మాట్లాడుతూ సుమారుగా గత 77 సంవత్సరాలు నుండి ఏపీటీఎఫ్ ఉపాధ్యాయుల సమస్యల కోసం పోరాటం చేస్తోంది అని గత ప్రభుత్వం కనీసం ఉపాధ్యాయుల సమస్యలు వినీదే కాదని నేటి ప్రభుత్వం సమస్యలను వింటున్నాము పరిష్కరిస్తాము అని అంటుందని ప్రభుత్వ పాఠశాలను నిర్వీర్యం చేయకుండా బలోపేతం చేయడానికి ప్రభుత్వాలు కృషి చేయాలని ఆమె అన్నారు కోవిడ్ టైంలో రఘువర్మ సుమారుగా 500 మంది ఉపాధ్యాయులు ఇళ్ల వద్దకు వెళ్లి వాళ్ల సమస్యలను తెలుసుకొని వెంటనే పరిష్కరించారని గత ఐదున్నర సంవత్సరాలలో ఉపాధ్యాయుల వాణిని శాసనమండలిలో నిర్భయంగా వినిపిస్తున్నారని తద్వారా పలు సమస్యలు పరిష్కరించారు అని ఆమె అన్నారు కావున రఘువర్మకు మొదటి ప్రాధాన్యత ఓటునిచ్చి గెలిపించాలని ఆమె అన్నారు ఈ సందర్భంగా ఆమె ఉపాధ్యాయుల పలు సమస్యలను తెలుసుకొని పలు సూచనలు సలహాలు ఆమె ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు దత్తి సత్యనారాయణ ఏపీటీఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు బి జోగినాయుడు రోటరీ క్లబ్ జిల్లా అధ్యక్షులు జెసి రాజు ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాల్తేరు శ్రీనివాసరావు స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## ఉపాధి పనుల్లో నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించాలి

### -ఉపాధి హామీ పథకం ప్రోగ్రాం అధికారి జి పైడితల్లి వెల్లడి

### -కొంకడివరంలో పనులు పరిశీలించిన ఎంపీడీవో పైడితల్లి

### -గొట్టివలసలో పనులు పరిశీలించిన ఉపాధి ఏపీవో గౌరీనాథ్

### -సాంకేతిక సహాయకులు ముందస్తు కొలతలు ఇచ్చి పనులు చేయించాలి...



**గరుగుబిల్లి , ఫిబ్రవరి 5, మేజర్ న్యూస్**

"ఉపాధి హామీ పథకం పను ల్లో పాల్గొంటున్న వేతన దారులకు ప్రభుత్వం నిర్దేశించిన వేతనం గిట్టు బాటు అయ్యేలా సాంకేతిక సహాయ కులు ముందస్తు కొలతలు ఇచ్చి వేతనదారులతో పనులు చేయిం చాల్సి ఉందని మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రోగ్రాం అధికారి మరియు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి వెల్లడించారు. మండల పరిధిలోని కొంకడివరము గ్రామంలో చేపడుతున్న ఉపాధి హామీ పథకం పనులను బుధవారం ఎంపీడీవో పైడితల్లి, అదేవిధంగా గొట్టివలస గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను మండల ఉపాధి హామీ పథకం ఏపీవో మండల గౌరీనాథ్ లు పరిశీలించారు. ఈసంద ర్భంగా ఉపాధి హామీ పథకం పనుల్లో పాల్గొంటున్న వేతనదారులకు సంబం ధించిన మస్తర్లను పనులు పరిశీలిం చిన అనంతరం క్షేత్ర సహాయకులు నల్ల సూర్యనారాయణకు తగు సూ చనలు సలహాలను అందజేశారు. గ్రామపంచాయతీలో చేపడుతున్న ఉపాధి హామీ పథకం పనుల్లో వేతన దారులు అధిక సంఖ్యలో పాల్గొనేలా క్షేత్ర సహాయకులు తగు చర్యలు చేప ట్టాల్సి ఉందని ఎంపీడీవో పైడితల్లి సూచించారు. ఉపాధిహామీ పథకం పనుల్లో వేతనదారులు ఉదయము, సాయంకాలం ,పాల్గొనేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకం పనులు జరుగుతున్న ప్రదేశంలో నీడ ఉండేందుకు వీలుగా స్థానికుల సహకారముతో టెంట్లను ఏర్పాటు చేసేందుకు తగుచర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఈపరిశీల నలో మండల ఉపాధి హామీ పథకం ఏపీవో మండల గౌరీనాథ్, క్షేత్ర సహా యకులు నల్ల సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లు కట్టకపోతే హౌసింగ్ స్కీమ్ రద్దు గృహాలలబ్ధిదారులతో.జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్



**బలిజిపేట/ సీతానగరం, ఫిబ్రవరి 5 మేజర్ న్యూస్:**

గృహాలు మంజూరైన లబ్ధిదారులు తక్షణం తమ గృహాలను నిర్మించుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ అన్నారు. బుధవారం బలిజిపేట మండలంలోని మిర్తివలస, బలిజిపేట గ్రామాల్లో ఉపాధి హామీ పనులు, గృహ నిర్మాణ లేఔట్లను, అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పేదలకు ప్రభుత్వం గృహాలను మంజూరు చేసిందని, ఆ గృహాలను లబ్ధిదారులు తక్షణం నిర్మించుకోవాలని అన్నారు. ఇంకా నిర్మాణం చేయని గృహాలు ఉంటే వాటిని రద్దుచేసి అవసరమైన లబ్ధిదారులకు మంజూరు చేయడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. లబ్ధిదారులకు అన్ని వివరాలను అవగాహన కలిగించాలని గృహ నిర్మాణ అధికారులను ఆదేశించారు. నిర్మాణాలకు అవసరమైన సహాయ సహకారాలను అందించాలని ఆయన ఆదేశించారు. అప్పటికి నిర్మాణాలు పూర్తి చేయుటకు ముందుకు రాకపోతే సంబంధిత వివరాలను అందించాలని ఆయన పేర్కొన్నారు. ఉపాధి హామీ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ వేతనదారులతో ముఖాముఖి మాట్లాడారు. వేతనదారుల హాజరును పరిశీలించారు. ఫారం పాండ్లను నిర్మించుకొనుటకు ఆసక్తి చూపించాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఫారం పాండ్ల వలన పొలాల్లో నీరు లభ్యంగా ఉంటుందని, పంటలు వేసుకోవడానికి సదుపాయంగా ఉంటుందని చెప్పారు. 100 రోజుల పని దినాలు పూర్తి చేసుకున్న వారి వివరాలు పరిశీలించారు. ఉపాధి హామీ పనులను బాగా చేపట్టి గ్రామాల్లో ఆదర్శంగా నిలవాలని ఆయన కోరారు. గరిష్ట వేతనం వచ్చే విధంగా పనులు చేపట్టాలని ఆయన సూచించారు. ఉపాధి పనిలో 100 రోజులు పని అందరు వినియోగించుకోవాలని సూచించారు. మిర్తివలస చెరువును పరిశీలించి అచ్చట జంగిల్ క్లియరెన్స్ చేయాలని, వర్షాలు కురిసినప్పుడు గండి పడకుండా గట్లను బలంగా వేయాలని ఆయన తెలిపారు. సచివాలయంలో రీసర్వే పనులు వేగవంతం చేయాలని ఆయన ఆదేశించారు. గ్రామ విజ్ఞాన కేంద్రాల్లో పోటీ పరీక్షలకు అనువైన అనేక పుస్తకలను ఏర్పాటు చేశామని వాటిని సద్వినియోగం చేసుకొని ఉన్నత ఉద్యోగాలు సాధించాలని సూచించారు. మిర్తివలస అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ విద్యార్థుల బరువు, ఎత్తులను పరిశీలించారు. వారికి అందిస్తున్న పౌష్టికాహార వివరాలను తనిఖీ చేశారు. చిన్నారులకు చక్కటి విద్యా ప్రమాణాలు ఇప్పటి నుండే బోధించాలని సూచించారు. పౌష్టికాహారాన్ని అందించి వారి ఆరోగ్యం మెరుగుదలకు కృషి చేయాలని ఆదేశించారు. గ్రామంలో ఉన్న గర్భిణీలు, బాలింతలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. టేక్ హోమ్ రేషన్ ప్రతి ఒక్కరికి అందాలని ఆయన స్పష్టం చేశారు. రక్తహీనత ఏ ఒక్కరికి ఉండరాదని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. గ్రామ సచివాలయ సిబ్బంది మంచి సేవలను అందించాలని ఆయన ఆదేశించారు. పల్లె పండుగ పనులు, పంచాయతీరాజ్ పనులను ఫిబ్రవరి మాసాంతానికి పూర్తి చేయాలని పంచాయతీరాజ్ సిబ్బందిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పనులు చేయడంలో జాప్యం చేస్తే కఠిన చర్యలు చేపడతామని ఆయన పేర్కొన్నారు. పనులు పూర్తికాక నిధులు వృధా అయితే సంబంధిత సిబ్బంది బాధ్యత వహించాలని ఆయన స్పష్టం చేశారు. సీతానగరం మండలం నిడగల్లులో జరుగుతున్న రహదారి పములను జిల్లా కలెక్టర్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి కె. రాబర్ట్ పాల్, గృహ నిర్మాణ సంస్థ ఇన్చార్జి అధికారి డాక్టర్ పి ధర్మారెడ్డి, మండల అధికారులు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో.



**సీతానగరం ఫిబ్రవరి 5 మేజర్ న్యూస్...**

ఉపాధి హామీ పథకంలో పెదబోగిలి. అ ప్ప య్య పేట గ్రామాలలో జరుగుతున్న పనులను ఎంపీడీవో పి త్రివిక్రమరావు క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధిహామీ వేతన దారులతో ఆయన మాట్లాడుతూ నిర్దేశించిన కొలతలు మేరకే పనులు చేసినప్పుడే ప్రభుత్వం నిర్దేశించిన నగదు చెల్లించడం జరుగుతుంది. పనుల్లో సమయపాలన తప్పనిసరిగా పాటించాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ క్షేత్రస్థాయి సిబ్బంది అప్పలనాయుడు ఆయన వెంట ఉన్నారు.

# పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం



నెల్లిమర్ల, ఫిబ్రవరి 5, మేజర్ న్యూస్:

ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచితే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామని కార్యదర్శి లెంక తౌడు చెప్పారు. మండలంలోని కొండగుంపాంలో బుధవారం నిర్వహించిన పారిశుధ్య పనులను ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా గ్రామంలోని డ్రెయినేజీలలో పూడికలు తీశారు. ఆయన మాట్లాడుతూ ఇళ్లలలో చెత్తను రోడ్లపై ఎక్కడబడితే అక్కడ వేయకుండా చెత్తబుట్టలో వేయాలని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. పరిశుభ్రతగా ఉంటే రోగాలకు దూరంగా ఉండొచ్చన్నారు.

# సినీ నటుడు సోనోసూద్ అందించిన అంబులెన్స్ ల్లో ఒకటి గుమ్మలక్ష్మీపురం ఏజెన్సీకి కేటాయించాలి.

## -అంబులెన్సులు లేకపోవడంతో గిరిజన ప్రజలు ఎదురుచూస్తూ మృతి చెందుతున్న వైనం.

## -మండల ప్రజలు కలెక్టర్కు, ప్రజా ప్రతినిధులకు విజ్ఞప్తి.



గుమ్మలక్ష్మీపురం, ఫిబ్రవరి 5 (మేజర్ న్యూస్).

గుమ్మలక్ష్మీపురం ఏజెన్సీకు రోగులకు వైద్యం అందించేందుకు ప్రధానమైనది భద్రగిరి సామాజిక ఆరోగ్య కేంద్రం. మండలంలో 27 పంచాయతీలు ఉన్నాయి. ఆ 27 పంచాయతీలకు వైద్యం అందించేందుకు భద్రగిరి సామాజిక ఆరోగ్య కేంద్రానికే హుటాహుటిన ప్రజలు రోగులను తరలిస్తూ ఉంటారు. అక్కడ వైద్యులు అందుబాటులో ఉంటే వైద్యం అందించి మెరుగైన వైద్యం కోసం పార్వతీపురం జిల్లా కేంద్ర ఆసుపత్రికి రిఫర్ చేస్తూ ఉంటారు కానీ, భద్రగిరిలో అందుబాటులో మాత్రం ప్రభుత్వ అంబులెన్స్ లేకపోవడంతో రోగులు ఎదురుచూస్తూ పలువురు మృతి చెందుతున్న సంఘటనలు కోకోల్లలు అని చెప్పొచ్చు. ఆర్థిక స్తోమత కలిగిన రోగులు అయితే ప్రైవేటు వాహనాలను కిరాయికి పెట్టుకుని అందుబాటులో ఉన్న ఆసుపత్రులకు వెళుతూ ఉంటారు. కానీ మండలంలో ఎక్కువ శాతం మంది బిపిఎల్ స్థాయిలోకి ఉన్న ప్రజలే అని చెప్పొచ్చు. వీరికి మాత్రం ప్రభుత్వ అంబులెన్స్ ఉంటేనే వైద్యం అందుతుంది. ఈ మేరకు భద్రగిరి ఆసుపత్రికి ఒక అంబులెన్సు కేటాయించే విధంగా ప్రజాప్రతినిధులు, అధికారులు కొంతమేరకు చొరవ తీసుకుని అధికారుల దృష్టికి ఈ ప్రాంత సమస్యను వివరించాలని మండల ప్రజలు కోరుతున్నారు. అంతేకాకుండా గుమ్మలక్ష్మీపురం ప్రాంతంలో ఏ యాక్సిడెంట్ అయినా 108 కోసం గంటల తరబడి సమయం వేచిఉండవలసిన పరిస్థితి ఏర్పడుతుంది.ఆ గంట సమయం అంబులెన్సు కోసం ఎదురుచూడటం వలన అత్యవసరంగా అందవలసిన వైద్యం కూడా సమయానికి అందక బాధితులు ప్రాణాలకు ముప్పు తప్పడం లేదు. ఇటువంటి ఘటనలు భద్రగిరి ఆసుపత్రి చరిత్రలో ఎన్నో చవిచూసిన సంఘటనలో కోకో ల్లలని చెప్పొచ్చు. కనుక ఎల్లప్పుడూ భద్రగిరి ఆసుపత్రిలో ఒక అంబులెన్సు రిజర్వ్ గా ఉంటే ఈ ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ఇటీవల రాష్ట్రానికి బాలీవుడ్ నటుడు, ప్రముఖ సంఘ సేవకుడు సోనోసూద్ 4 అంబులెన్సును ఉచితంగా అందించిన నేపథ్యంలో పార్వతీపురం మన్యం జిల్లాకు రెండు అంబులెన్సులను ప్రభుత్వం కేటాయించింది. ఈ నేపథ్యంలో అందులో ఒకటి గుమ్మలక్ష్మీపురం ఏజెన్సీకి కేటాయిస్తే గిరిజన ప్రజలకు వైద్యం చేరువ అవుతుందని మండల ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# చెరువుల్లో చేప పిల్లల పెంపకంతో లాభాలు



పార్వతీపురం రూరల్ ఫిబ్రవరి 5 (మేజర్ న్యూస్) :

చేప పిల్లలను సరైన పద్ధతిలో పెంచుకుంటే ప్రతి మత్స్యకారుడు ఆర్థిక శరత్వాన్ని పొందవచ్చు తిరుపతయ్య అన్నారు. మండలంలోని నర్సిపురం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం, సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో బుధవారం చేప పిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్వతీపురం పరిధిలో గల 11 చెరువులకు గాను రెండు లక్షల 74వేల 710 చేప పిల్లలను అలాగే పి ఎం ఎం ఎస్ వై 2020-21 లో భాగంగా 16 డిపార్ట్మెంట్ చెరువులలో 1,27,200 చేప పిల్లలను విడుదల చేయటం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ అభివృద్ధి అధికారి ఎల్లేటి శ్రీదేవి,యం.సరళ నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ (ఐటీడీఏ) జి గౌరి నాయుడు ఏపిఎం బి. సన్నిబాబు, పార్వతీపురం మత్స్యకార సంఘం అధ్యక్షులు ఎం శ్రీనివాస్ సింగిడి.గున్నారావు, గ్రామ మత్స్య సహాయకులు పాల్గొన్నారు.

# నెల్లిమర్ల అమరవీరుల స్ఫూర్తిని కొనసాగించాలి



నెల్లిమర్ల, ఫిబ్రవరి 5, మేజర్ న్యూస్:

నెల్లిమర్ల అమరవీరుల ప్రాణత్యాగం దేశంలో కార్మిక వర్గంపై పాలకుల చేపట్టిన హక్కుల దాడిని నిరోధించిందని ఐఫ్ టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేశ్వరరావు అన్నారు. నెల్లిమర్ల అమరవీరుల 31వ వర్ధంతి సభ మంగళవారం రాత్రి నామాల తిరుపతి రావు అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా ఐఫ్ టియు పతకాన్ని జిల్లా ఉపాధ్యక్షులు కాళ్ల అప్పలసూరి ఎగురవేశారు. అనంతపురం అమరవీరులు కాళ్ల అప్పల సత్యనారాయణ, నల్లి ముత్యాల నాయుడు, దువ్వారపు చిన్న, కోళ్ల అచ్చప్పుడు, కల్లూరు రాంబాబు చిత్రపటాలకు నివాళ్లర్పించారు. అరుణోదయ కళాకారులు అమరవీరులపైన రాసిన పాటలు పాడి నివాళ్లర్పించారు. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నెల్లిమర్ల అమరవీరుల స్ఫూర్తితో హక్కుల సాధనకు పోరాడాలని చెప్పారు. కార్యక్రమంలో నాస్తిక సమాజం జాతీయ నాయకులు జీడి సారయ్య, ఇఫ్టూ జిల్లా అధ్యక్షులు రొంగలి అప్పలరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి బి గీత, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర నాయకులు ఏడుకొండలు పాల్గొన్నారు.

# తోటపల్లిలో ఘనంగా ప్రారంభమైన పూజా కార్యక్రమాలు

### -శ్రీవెంకటేశ్వరస్వామి నూతన ఆలయ పునఃప్రతిష్ట సందర్భంగా ప్రత్యేక పూజలు

### -విగ్రహ పునఃప్రతిష్ట మరియు కుంభాభిషేక, వార్షిక కళ్యాణ మహోత్సవంలు

### -శ్రీమదభినవోద్దండ విద్యాశంకర భారతీస్వామివారి ఆశీస్సులతో కార్యక్రమం

### -తోటపల్లి ఈవో వి వి సూర్యనారాయణ వెల్లడి







గరుగుబిల్లి, ఫిబ్రవరి5, మేజర్ న్యూస్:

ఉత్తరాంధ్రలో చిన తిరు పతిగా ప్రసిద్ధి చెందిన తోటపల్లిలో వెలసిన స్వయంభూ శ్రీపద్మావతి సమేత శ్రీవెంకటేశ్వరస్వామి వారి నూతన ఆలయ%శీ% మరియు విగ్రహ పునఃప్రతిష్ట కార్యక్రమములు సంద ర్భంగా బుధవారం పూజా కార్యక్ర మాలు ప్రారంభమయ్యాయి. ఈమేర కు బుధవారం ఉదయం విశ్వక్సే నపూజ, పుణ్యాహవాచనం, ప్రాయ శ్చిత్తం ,రుత్విగ్వరుణ, దీక్షా వస్త్ర, కంకణధారణ, మృత్యంగ్రహణం, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని దేవస్థానం కార్యనిర్వహణాధికారి వి వి సూర్య నారాయణ తెలిపారు. అదేవిధంగా సాయంకాలం యాగశాల ప్రవేశం, అంకురారోపణ, ధ్వజారోహణం, వాస్తుహోమం, దేవతాపానం, పర్య గ్నికరణం, బింబశోధనం, నీరాజనం, తదితర పూజా కార్యక్రమాలు నిర్వ హించడం జరుగుతుందన్నారు. పూజా కార్యక్రమాలు ప్రారంభం సందర్భంగా ఆయా గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిం చారని పేర్కొన్నారు. అదేవిధంగా గురువారం సుప్రభాతసేవ ,విష్ణు సూక్త పారాయణం, సేవాకాలము, ద్రవిడ ప్రబంధం, మండపారాధనలు, మూర్తి ప్రబంధం ,మూర్తి కుంభారాధన, అగ్ని ప్రతిష్టాపన, పంచగవ్యాధి వాసం, హోమములు, క్షీరాధివాసం, అధి వాస హోమములు, జలాధి వాసం, ప్రాయశ్చిత్త హోమములు, దాన్యా ధివాసం, నీరాజనం, మంత్ర పుష్ప ములు, పంచశయ్యాధివాసం, తదితర పూజ కార్యక్రమాలు నిర్వ హించడం జరుగుతుందన్నారు. ఈమేరకు స్వయం భూ శ్రీపద్మావతి సమేత శ్రీవెంకటేశ్వర స్వామి వారి నూతన ఆలయం, విగ్రహ పున: ప్రతిష్ట మరియు కుంభాభిషేక వార్షిక కళ్యాణ మహోత్సవములు, శ్రీపుష్ప గిరి పీఠాధిపతులు జగద్గురువులు శ్రీమధభినవోద్దండ విద్యాశంకర భారతీస్వామి వారి ఆశీస్సులతో కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ప్రతిష్టా కార్యక్రమం పాంచరాత్రి ఆగమ విధానముగా బ్రహ్మశ్రీ కొడవగంటి వెంకటనర సింహా చార్యులు బ్రహ్మత్వమున, మరియు వేద హవనములతో, చతుర్వేద పారాయ ణములతో తిరుమల తిరుపతి దేవ స్థానం వేద పండితుల సహకారంతో వైదిక మంత్ర అనుష్టా నములతో బ్రహ్మశ్రీ జంధ్యాల జగన్నాధ శాస్త్రి పర్యవేక్షణలో, ఆలయ ప్రధాన అర్చకులు వి వి అప్పలాచార్యులు తదితరుల సహకారముతో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందని కార్యనిర్వహణ అధికారి వి వి సూర్యనారాయణ వెల్లడించారు.అదేవిధంగా శ్రీవెంకటేశ్వర స్వామి నూతన ఆలయ మరియు విగ్రహ పున: ప్రతిష్ట కార్యక్రమాలు దేవాదా య శాఖ ఆధ్వర్యంలో టెంపుల్స్ డెవలప్మెంట్ సేవా ట్రస్ట్ సమన్వ యంతో నిర్వహిస్తున్నామని తెలి పారు. ఈమేరకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదములు స్వీకరించాలని దేవ స్థానం కార్య నిర్వాహన అధికారి వి వి సూర్యనారాయణ కోరారు.

# 15 లోగా మండల కమిటీలను పూర్తి చేయాలి : పరశురామరాజు

గాజువాక, ఫిబ్రవరి 5, మేజర్ న్యూస్



విశాఖ జిల్లాలో భాజపాను బలోపేతం చేయడంలో మండల కమిటీలు ముఖ్య పాత్ర పోషించాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎంఎంఎన్ పరశురామరాజు అన్నారు.గాజువాక పాత కర్నవానిపాలెం పార్టీ కార్యాలయంలో మంగళవారం నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు అధ్యక్షతన నియోజకవర్గ స్థాయి సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథి మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని,రాష్ట్రంలో కూడా ఎన్డీఏ కూటమి అభివృద్ధి,సంక్షేమ%శీ%లో దూసుకుపోతుందని తెలిపారు.ఈ నేపథ్యంలో పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేస్తూ ప్రజాభిమానాన్ని చూరగొనేలా ప్రతి ఒక్కరూ పని చేయాలన్నారు.నియోజకవర్గ పరిధిలోని 9 మండల కమిటీలలో సమర్థులను నియమించడం ద్వారా పార్టీ పటిష్టత మరింత పెరుగుతుంది అన్నారు.కేఎన్నార్ మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ కు ప్రత్యేక ప్యాకేజీని ఇచ్చి ఆదుకున్న కేంద్రానికి ధన్యవాదాలు తెలిపారు.నాడు ప్రధాని మోదీపై విమర్శలు చేసిన వాళ్లంతా నేడు మోదీ నాయకత్వం దేశానికి అవసరం అని అంటున్నారని అన్నారు.అనంతరం జిల్లా అధ్యక్షుడు పరశురామరాజు,మాజీ అధ్యక్షుడు రవీంద్ర మేడపాటిలని ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జ్ పొలిమేర శ్రీనివాస్,ధనేష్ , డాక్టర్ గొర్లె సత్యనారాయణ,నాయకులు యువశ్రీ,దేనంకొండ కృష్ణంరాజు,బాటా శ్రీనివాస్,గూటూరు శంకరరావు,బొండా ఎల్లాజీ,సిరసపల్లి నూకరాజు,నాగేశ్వరరావు,వర్రె లలిత,రోహిణి,కట్టా పద్మ,భువనేశ్వరి,పావని , శ్రీదేవి,అనిత,జిలకర్ర రమణ,గోలి.శంకరరావు,నాగేంద్ర,అప్పలరాజు,అశోక్,తాతారావు,శ్రీనివాన్,మునలయ్య ,రంగనాయకులు,బొత్స.దిలీప్,సత్యనారాయణ,మహేష్,వరలక్ష్మీ,నాగరాజు,ఈశ్వరరావు,రంజిత్,సూరిబాబు,సంతోష్,అప్పలరెడ్డి,సురేష్ రెడ్డి,కృష్ణారెడ్డి,విజయ,రమాదేవి,జైస్వాల్,రామస్వామి,రాజశేఖర్,రామునాయుడు తదితరులు పాల్గొన్నారు.

# శంకర్ ఫౌండేషన్ మెగా కంటి వైద్య శిబిరం.



కె. కోటపాడు, ఫిబ్రవరి, 5 (మేజర్ న్యూస్)

కె.కోటపాడు లో శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 65 మంది రోగులు కంటి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. డిస్ట్రిక్ట్ బ్లడ్ కోఆర్డినేటర్ పైల గోపి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కంటి వైద్య శిబిరంలో 10 మంది రోగులు కంటి ఆపరేషన్లకు అర్హులుగా గుర్తించబడ్డారు. వీరిని విశాఖలో గల శంకర్ ఫౌండేషన్ వారి కంటి వైద్య ఆసుపత్రికి తీసుకువెళ్లి ఆపరేషన్ నిర్వహిస్తామని శంకర్ ఫౌండేషన్ మేనేజర్ అరుణ్ కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దోకల లక్ష్మీ నరసింహమూర్తి, బండారు నారాయణ పాత్రుడు, రెడ్డి అప్పారావు, జిల్లా జర్నలిస్టు సంఘం నాయకులు, సీనియర్ జర్నలిస్ట్ ఎలమంచిలి ధర్మారావు తదితరులు ఉన్నారు.

# లేబర్ కోడ్ లు అమలు నిరసిస్తూ సిఐటియు నాయకులు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం.



సీతనగరం ఫిబ్రవరి 5 మేజర్ న్యూస్..

ఫిబ్రవరి 5న లేబర్ కోడలు అమలకు వ్యతిరేకంగా దేశవ్యాప్త నిరసనలో భాగంగా మండలం నిడగల్లు గ్రామంలో స్కీం వర్కర్లు సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రామిక మహిళా నాయకులు,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి ఇందిర,జి. జ్యోతి, వై శాంతి కుమారి మాట్లాడుతూ దేశంలో కార్మకవర్గం పకుమారిసాధించుకున్న 49 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ, కోవిడ్ కాలంలో దుర్మార్గంగా పార్లమెంట్లోను ఎటువంటి చర్చ జరగకుండా 2019లో మోడీ సిద్ధమైన ఇంతవరకు అమలు చేయలేకపోయాడు ఇప్పుడు మోడీ 3వ ప్రభుత్వంలో అమలుచేయడానికి సిద్ధంగా ఉంది. ఏ క్షణానైనా అమలు ఉత్తర్వులు ఇస్తామని ఇటీవల ఆర్థికశాఖా మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ సమావేశంలో ప్రకటించటాన్ని, కార్పొరేటర్ ప్రయోజనం చేకూర్చే బడ్జెట్ కార్మికులకి స్కీం వర్కర్లకి పైసా ప్రయోజనం లేని బడ్జెట్ ను కార్మికులు కార్మిక సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తూ పోరాటానికి ఆందోళనకు పిలుపునిచ్చాయి అందుకు కార్మిక వర్గానికి ప్రస్తుతం వున్న కొద్దిపాటి హక్కులను కుదించడమే లేబర్ కోడ్ లు ముఖ్య ఉద్దేశం సరలీకరణ విధానాల అమల లో భాగంగా ప్రస్తుత కార్మిక చట్టాలు తమకు అడ్డంకిగా ఉన్నాయని వాదిస్తున్నారు. కార్యకహక్కులు కలరాసి పెట్టుబడులకు పెద్దపి వేయడానికి లేబర్ కోడ్లు వచ్చాయి లేబర్ కోడ్ లు అమలులోకి రాకుండానే పరోక్షంగా లేబర్ కోడ్లు అమలచేస్తున్నది. లేబర్ కోడ్లుఅమలులోకి తెచ్చి కార్మిక వర్గాన్ని కట్టుబానిసలుగా పనిచేయించి దోపిడీని మరింత తీవ్రతరం చేయబోతున్నది. అందుకు సిఐటియు యావత్ కార్మిక వర్గాన్ని చైతన్య పరచాలి. లేబర్ కోర్టుల వలన కార్మికులకు సంఘం పెట్టుకొని హక్కు పోతుంది. రిజిస్ట్రేషన్ చేయించే సమయం పెరుగుతుంది. సమ్మె చేసే హక్కు నిర్వీర్యం చేయబడుతుంది. ఏ హక్కులో లేనప్పుడే కార్మిక వర్గం పోరాడి హక్కులు సాధించింది. పోరాడిన హక్కులు లేకుండా చేస్తామంటే కార్మిక వర్గం కాళ్లు ముడుచుకొని కూర్చోరాదు. పోరాడి మన హక్కులను సాధించుకోవాలని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో యూనియన్ నాయకులు టీ జై లక్ష్మి. రాజమణి .అనసూయమ్మ .పుష్ప .మీన. సావిత్రి తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బేబీ నాయన ను ప్రజాపద్దులు కమిటీ సభ్యులుగా నియమించడం పట్ల హర్ష

బాడంగి, ఫిబ్రవరి 5, మేజర్ న్యూస్:



నిస్వార్థపరుడు నిరంతరం ప్రజా క్షేమాన్ని కోరి ఎటువంటి పదవులను కూడా ఆశించకుండానే గతంలో నా నేడు ఎమ్మెల్యే అయిన తర్వాత కూడా ప్రజలందరికీ అన్నివేళలా అందుబాటులో ఉంటూ కష్టం అన్నవారికి పార్టీలకతీతంగా అడగకుండానే నేనున్నాను అంటూ వారి దగ్గరికి వెళ్లి తనకు తోచిన సహాయాన్ని అందిస్తున్న మంచి మనసున్న మహారాజు ఎమ్మెల్యే బేబీ నాయన అని అటువంటి సమర్థవంతం కలిగినటువంటి ప్రజా నాయకుడు కు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజాపద్దుల కమిటీ సభ్యులుగా నియమించడం పట్ల బాడంగి మండలం ప్రజల తరఫున కూటమి ప్రభుత్వమునకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు టిడిపి పార్టీ మండల అధ్యక్షులు తెంటు రవిబాబు అన్నారు బుధవారం ఆయన సూర్యా ప్రతినిధి తో మాట్లాడుతూ ప్రజల వద్ద నుంచి వస్తున్న ఆదాయమును అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడేలా న్యాయం చేయగల సమర్థవంతుడు బేబీ నాయన అని అటువంటి మంచి వ్యక్తిని నియమించడం పట్ల రవిబాబు తో పాటు టిడిపి పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ జనరల్ సెక్రెటరీ పాలవలస గౌరు, రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లి అప్పలనాయుడు, వైస్ ఎంపీపీ సింగిరెడ్డి భాస్కరరావు, టిడిపి పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఎల్ సత్యం మాజీ ఎంపీపీ బొంతు త్రినాధ నాయుడు మండలంలోని తాజా మాజీ ప్రజా ప్రతినిధులు టిడిపి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నార

## ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించే నాయకుడినే ఎన్నుకోవాలి ఐక్యంగా ఉద్యమాలు చేస్తేనే సమస్యలు పరిష్కారం ఏపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చెన్నుపాటి మంజుల






రామభద్రపురం మేజర్ న్యూస్

శ్రీకాకుళం విజయనగరం విశాఖపట్నం ఉపాధ్యాయ నియోజకవర్గము నుండి శాసన మండలి కి పోటీ చేయుచున్న పాకలపాటి రఘువర్మకు మీ మొదటి ప్రాధాన్యత ఓటునిచ్చి గెలిపించాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చెన్నుపాటి మంజుల అన్నారు బుధవారం రామభద్రపురం %ఓ జూ ప్ర ం% హైస్కూల్లో పాఠశాల ఉపాధ్యాయులతో మాట్లాడుతూ సుమారుగా గత 77 సంవత్సరాలు నుండి ఏపీటీఎఫ్ ఉపాధ్యాయుల సమస్యల కోసం పోరాటం చేస్తోంది అని గత ప్రభుత్వం కనీసం ఉపాధ్యాయుల సమస్యలు వినీదే కాదని నేటి ప్రభుత్వం సమస్యలను వింటున్నాము పరిష్కరిస్తాము అని అంటుందని ప్రభుత్వ పాఠశాలను నిర్వీర్యం చేయకుండా బలోపేతం చేయడానికి ప్రభుత్వాలు కృషి చేయాలని ఆమె అన్నారు కోవిడ్ టైంలో రఘువర్మ సుమారుగా 500 మంది ఉపాధ్యాయులు ఇళ్ల వద్దకు వెళ్లి వాళ్ల సమస్యలను తెలుసుకొని వెంటనే పరిష్కరించారని గత ఐదున్నర సంవత్సరాలలో ఉపాధ్యాయుల వాణిని శాసనమండలిలో నిర్భయంగా వినిపిస్తున్నారని తద్వారా పలు సమస్యలు పరిష్కరించారు అని ఆమె అన్నారు కావున రఘువర్మకు మొదటి ప్రాధాన్యత ఓటునిచ్చి గెలిపించాలని ఆమె అన్నారు ఈ సందర్భంగా ఆమె ఉపాధ్యాయుల పలు సమస్యలను తెలుసుకొని పలు సూచనలు సలహాలు ఆమె ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు ఏపీటీఎఫ్ జిల్లా సాహియా అధ్యక్షులు జే హెచ్ సి రాజు మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న ముఖ్య సమస్యలను ఏపీటీఎఫ్ గుర్తించిందని పాలకవర్గల పై ఒత్తిడి తెచ్చి ఈ సమస్యలన్నీ పరిష్కరించే విధంగా ఏపీటీఎఫ్ ఆలు పెరగని పోరాటం చేస్తుందని అన్నారు పార్టీలకు అతీతంగా అందరి సమస్యలపై రఘువరన్ ఎన్నుకల్లో గెలిపించి శాసన మండలిలో ఉపాధ్యాయులు సమస్యలపై తలమెత్తే విధంగా అవకాశం కల్పించాలని కోరారు ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి శ్రీనివాసరావు జిల్లా గౌరవ అధ్యక్షులు బి జోగినాయుడు బొబ్బిలి మండల శాఖ అధ్యక్షులు సిహెచ్ ప్రవీణ్ కుమార్ పాఠశాల ఉపాధ్యాయులు అందరూ పాల్గొన్నారు

## మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి: రూరల్ ఎస్సై




**పార్వతీపురం రూరల్ ఫిబ్రవరి 5 (మేజర్ న్యూస్):**

మత్తు పదార్థాలకు ,మాదకద్రవ్యాలకు బానిసలై జీవితాన్ని నాశనం చేసుకోవద్దని రూరల్ ఎస్సై సంతోషి అన్నారు. జిల్లా అధికారుల సూచనలకు మేరకు మండలంలోని వెంకంపేట వై జంక్షన్ లో బుధవారం సంకల్పం ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆమె ప్రజలతో మాట్లాడుతూ మత్తు పదార్థాలు ఉపయోగించడం వల్ల జీవితం ఏ విధంగా నాశనమవుతుంది ముఖ్యంగా యువత ఎలా చెడిపోతున్నారన్నదానిపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఉన్నత విద్యాల కోసం తల్లిదండ్రులకు దూరంగా ఉంటున్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని వారి యొక్క ప్రవర్తన నడవడిక మానసిక స్థితిగతులపై ఎప్పటికప్పుడు పరిశీలిస్తుండాలని అన్నారు. చెడు స్నేహితులతో కలిసి అనేకమంది యువత బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ముఖ్యంగా గంజాయితో పాటు ఇతర మాటక ద్రవ్యాలు భారినపడి నాశనం అవుతున్నారని ఇది మంచిది కాదన్నారు ప్రతి ఒక్కరూ సంకల్ప ప్రతిజ్ఞతోనే మాటక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఇటువంటివి అక్రమ రవాణా చేసిన లేక ఎవరైనా నిల్వ ఉంచిన పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

## లగుడు గోవిందరావు కు ఇంటర్నేషనల్ పీస్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్.

### -ఈ నెల 9 వ తేదీన హైదరాబాద్ లో ప్రదానం.



**కే కోటపాడు ,ఫిబ్రవరి, 5 (మేజర్ న్యూస్)**

ఇంటర్నేషనల్ పీస్ యూనివర్సిటీ ( గ్లోబల్ అక్రిడిటేషన్ కౌన్సెల్ జర్మనీ ) గత మూడు దశాబ్దాలుగా ఉత్తరాంధ్ర పరిరక్షణ సమితి అధ్యక్షులుగా , రాష్ట్ర అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ వెలమ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా, జాతీయ అధ్యక్షులు బీసీ సంక్షేమ సంఘం, చైర్మన్ లగుడు ఫౌండేషన్, లగుడు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చేసిన ప్రజా పోరాటాలు, సోషల్ సర్వీస్ చేసిన సేవలకు గుర్తింపుగా లగుడు గోవిందరావును ఎంపిక చేయడం జరిగింది. ఈ యొక్క గౌరవ డాక్టరేట్ ను ఈ నెల 9 వ తేదీన హైదరాబాద్ లో స్నాతకోత్సవం సందర్భంగా హైదరాబాద్ లో ఇవ్వడం జరుగుతుంది.గత మూడు దశాబ్దాలుగా ప్రజా ఉద్యమాలు, ప్రజా పోరాటాల, సోషల్ సర్వీస్ చేసినందుకుగాను గౌరవ డాక్టరేట్ జర్మనీ ఇవ్వడం జరుగుతుందని లగుడు తెలిపారు.

## కొండపేట దీర్ఘకాలిక సమస్య పరిష్కారం

**నెల్లిమర్ల, ఫిబ్రవరి 5, మేజర్ న్యూస్:**



నెల్లిమర్ల నగరపంచాయతీ పరిధి తూర్పు మహారాజు పేట(కొండపేట) దీర్ఘకాలిక సమస్య బుధవారం పరిష్కారమైంది. కొండపేటకు వెళ్లే రహదారిలో అధికారులు విద్యుత్ స్తంభాలు వేసి కేబుల్ వేయలేదు. దీంతో నెల్లిమర్ల బ్రిడ్జ్ నుంచి కొండపేటకు వెళ్లే రహదారి రాత్రివేళలో అంధకారం అలుముకుండేది. దీంతో మహిళలు, పిల్లలు గ్రామానికి వెళ్లడానికి భయపడేవారు. విద్యుత్ శాఖ అధికారులు స్తంభాలకు కేబుల్ ఎర్పాటు చేశారు.త్వరలో లైట్లు ఏర్పాటు చేస్తామని ఈ పనులను పర్యవేక్షించిన కూటమి నాయకులు ఆల్తి శ్రీనివాసరావు, నడిపేన నారాయణరావు చెప్పారు. దీరకాలంగా ఉన్న సమస్య పరిష్కారం కావడంతో కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అధికారునిగా ఎంపీడీవో ఉషారాణి

**మునగపాక ఫిబ్రవరి 5 మేజర్ న్యూస్**



ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల అధికారిని గా ఎంపీడీవో ఎం ఉషారాణి నియమిస్తూ ఎలక్షన్ కమిషనర్ మరియు జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు, ఈ సందర్భంగా ఎం సి సి ( మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ) అధికారిని ఎం ఉషారాణి మాట్లాడుతూ విశాఖ, శ్రీకాకుళం, విజయనగరం, ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా ఈనెల 27వ తేదీన ఎన్నికలు జరుగుతాయి అని, మార్చ్ 3న కౌంటింగ్, మార్చి ఎనిమిదో తేదీ వరకు ఎన్నికల కోడ్ అమలులో ఉంటుందని, ఎక్కడ రాజకీయ పార్టీ సమావేశాలు, నిర్వహించరాదని, మెయిన్ రోడ్డు గ్రామాలలో, రాజకీయ నాయకుల ఫ్లెక్సీలు కటౌట్లు, అలాగే శంకుస్థాపన ప్రారంభోత్సవాలు, కొత్త పనులకు తీర్మానాలు చేయకూడదని వివరించారు, అత్యవసరమైన త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా అధికారులు పనిచేయాలన్నారు, మండలంలో ఎక్కడైనా సరే ఎన్నికల కోడ్ ప్రతిష్టంగా అమలవుతుందని, ఎవరైనా ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అధికారిని ఎం ఉషారాణి అన్నారు

## నాగులపల్లి రోడ్డు విస్తరణకు సర్వే

**మునగపాక ఫిబ్రవరి 5 మేజర్ న్యూస్**



మండలంలో నాగులపల్లి గ్రామంలో వినాయకుని గుడి నుంచి పి ఎస్ ఎస్ వద్ద గల వాటర్ ట్యాంక్ వరకు రోడ్డు విస్తరణ వెడల్పు చేయుటకు స్థానిక శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ ఆదేశాలు మేరకు సర్వే పనులు ప్రారంభించారు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ నాగులపల్లి మెయిన్ రోడ్ నుంచి రామాలయం గుడి వరకు, వినాయకుడి గుడి నుంచి వాటర్ ట్యాంక్ వరకు రోడ్డు విస్తరణ వెడల్పు చేయుటకు ఎనర్జీస్ నిధులతో సిమెంట్ రోడ్డు వేయటకు ప్రతిపాదన తయారు చేస్తామని, త్వరలోనే పనులు ప్రారంభించి,ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే నాగులపల్లి అభివృద్ధి ప్రదాత, స్థానిక శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ చే శంకుస్థాపన చేస్తామన్నారు, ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శిరమేష్,నాగేశ్వరరావు,ఇంజనీరింగ్ అసిస్టెంట్లు వినయ్, భవ్య, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్ష కార్యదర్శులు పొలమరశెట్టి నాగు, మల్ల అప్పలనాయుడు, పెతకం శెట్టి కుమార్, డీలర్ రమేష్, తదితరులు పాల్గొన్నారు

## పిఏసి సభ్యునిగా బేబీనాయన మండల నాయకులు హర్షం



**రామభద్రపురం,ఫిబ్రవరి 5 మేజర్ న్యూస్**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ ప్రజా పద్దుల కమిటీ ఛైర్మన్ గా ఆముదాలవలస శాసనసభ్యుడు కూన రవికుమార్ ను, సభ్యునిగా స్థానిక శాసనసభ్యుడు ఆర్ వి యస్ యస్ కే రంగారావు బేబినాయనను నియమించడం పట్ల స్థానిక మండల తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణహర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. మండలతెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కరణం విజయ భాస్కర్ రావు వాణిజ్య విభాగం కార్యదర్శి,ముచ్చర్లవలస సర్పంచ్ కనిమెరక శంకరరావు మండల తెలుగుయువత అద్యక్షుడు ముల్లు రాంబాబు,కోటశిర్లాం సర్పంచ్ ప్రతినిధి తాడ్డి శ్రీనివాసరావు,మండల పార్టీ ఉపాధ్యక్షులు కొండకెంగువ మాజీ సర్పంచ్ సిరిపురం శ్రీనివాసరావు,జన్నివలస మాజీ సర్పంచ్ పత్తిగుళ్ళ యోగినాయుడు,అధికార ప్రతినిధి బెవర చిన్నారావు తదితరులు తమ హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.బేబీనాయనను ఈ కమిటీలో సభ్యులుగా నియమించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లకు తమ క్రుతజ్ఞతలు తెలిపారు.

## వెలుగు ఆఫీస్ లో క్యాన్సర్ పై అవగాహన సదస్సు

**మునగపాక ఫిబ్రవరి 5 మేజర్ న్యూస్**

మండల కేంద్రమైన మునగపాక మండల మహిళా సమైక్య భవనంలో బుధవారం క్యాన్సర్ పై అవగాహన సదస్సు నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ఎంపీడీవో ఎం ఉషారాణి, మండల ప్రభుత్వ వైద్యాధికారిని డాక్టర్ వి.విమలగిరి పాల్గొని మాట్లాడుతూ క్యాన్సర్ గురించి మూడు రకాలు ఉన్నాయని, అవి నోటి, రొమ్ము, గర్భాశయ క్యాన్సర్ రాకుండా ఏ విధమైన జాగ్రత్తలు తీసుకోవాలి, వచ్చిన తర్వాత ఏ విధంగా క్యాన్సర్ ఎదుర్కోవాలి, సెల్ఫ్ అనాలసిస్ ఏ విధంగా చేసుకోవాలి అని మహిళలకు తెలియజేశారు, కలెక్టర్ మరియు ప్రాజెక్టు డైరెక్టర్ డి ఆర్ డి ఎ వారి ఆదేశాల ప్రకారం ప్రతి గ్రామంలో మూడు రోజులు అవగాహన సదస్సు,ర్యాలీలో నిర్వహించాలని అన్నారు, ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం బాలరాజు, సీసీలు వేణు, రామకృష్ణ, శ్రీను, నాగమణి, అనురాధ, అకౌంటెంట్ వెంకటలక్ష్మి, వివో ఏలు, మండలంలో గల అన్ని గ్రామాల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు

## ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేత

**మాధవధార మేజర్ న్యూస్ :-**

మురళి నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సదుపాయాలు కల్పించాలని



విశాఖపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజును మంగళవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా 50వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గం అధికార ప్రతినిధి సనప వరప్రసాద్ మాట్లాడుతూ మురళి నగర్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం చేసేందుకు డైనింగ్ హాల్,ఫర్నిచర్ సదుపాయాలు కల్పించాలని కోరారు. ఈ విషయంపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు హేమలత,పొన్నాడ అప్పారావు మాస్టర్, బిజెపి నాయకులు తమ్మినేని పద్మజ,లోహితరావు ఉన్నారు.

## మద్యం షాపు దరఖాస్తుకు గడువు పెంపు

**నెల్లిమర్ల, ఫిబ్రవరి 5, మేజర్ న్యూస్:**



ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని నెల్లిమర్ల మండలంలో మద్యం షాపు ఏర్పాటుకు దరఖాస్తు చేసుకోవడానికి ప్రభుత్వం గడువు పెంచిందని సిఐ ఎం వెంకటరావు తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కల్లు గీత కులస్తుల కోసం కేటాయించిన షాపు ఏర్పాటుకు ఈ నెల 8వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉందన్నారు. దరఖాస్తుదారులు తమ కుల ధ్రువీకరణ పత్రం, నివాస ధ్రువీకరణ పత్రం, ప్రభుత్వం జారీ చేసిన గుర్తింపు కార్డు, మూడు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు తప్పనిసరిగా తమ దరఖాస్తుతో అందజేయాలని సూచించారు. అలాగే ప్రభుత్వం నిర్దేశించిన ఫీజు రూ 2 లక్షలు చెల్లించాల్సి ఉంటుందని సిఐ పేర్కొన్నారు. దరఖాస్తులను నెల్లిమర్ల ఎక్సైజ్ స్టేషన్లో ఈ నెల 8వ తేదీ సాయంత్రం 5 గంటల్లోపు అందజేయాలని చెప్పారు.

## తాండవ ప్రాజెక్టు వద్ద నీటి సంఘాల అధ్యక్షులు డైరెక్టర్లతో సమావేశం. తాండవ ప్రాజెక్టును పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి : స్పీకర్ అయ్యన్నపాత్రుడు.



**నర్సీపట్నం ఫిబ్రవరి 5 మేజర్ న్యూస్:**

నాతవరం మండలం తాండవ ప్రాజెక్టు వద్ద 27 నీటి సంఘాలు, 324 మంది డైరెక్టర్లు, 27 మంది ప్రెసిడెంట్లు ఐదుగురు డిసి నెంబర్లతో ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పాల్గొన్నారు. ముందుగా నల్లగొండ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నర్సీపట్నం నియోజకవర్గంలో ఏకైక పెద్ద ప్రాజెక్ట్ తాండవ ప్రాజెక్ట్ అని తెలిపారు. తాండవ ప్రాజెక్టును అభివృద్ధి చేయడంపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించిందని అన్నారు, వర్షాకాలానికి ముందే తాండవ మరమ్మత్తుల పనులు పూర్తిచేయాలని కమిటీ సభ్యులను ఆదేశించారు. తాండవ ప్రాజెక్టును టూరిజం ప్రాజెక్టుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తుని మాజీ ఎమ్మెల్యే రాజా అశోక్ బాబు, తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ, జనసేన నర్సీపట్నం ఇంచార్జ్ రాజాన వీర సూర్య చంద్ర, తాండవ వైస్ చైర్మన్ మేడప రెడ్డి జోగు బాబు, పారిశ్రామికవేత్త, టిడిపి యువనేత వెలగా వెంకటకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## ఏడాదిగా వేతనం ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేసిన మాడుగుల సబ్ రిజిస్టర లో సీనియర్ అసిస్టెంట్,.



**మేజర్ న్యూస్**

వి మాడుగుల. సబ రిజిస్టర్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ పనిచేస్తున్న మైలపల్లి సముద్రం ఆఫీస్ ముందు నిరసన వ్యక్తం చేశారు సుమారుగా సంవత్సరం నుండి నా జీతం అందలేదని దీనికి కారణం రిజిస్టర్ పురుషోత్తమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు నాకు ఆరోగ్యం బాగోలేదు కనీసం మందులు కొనుక్కోవడానికి కూడా డబ్బులు లేవని ఇబ్బందిగా ఉందని నా పరిస్థితి బాగోలేదని ఒక నెల రోజుల్లోనేను రిటైర్మెంట్ అవతానని నా ఆరోగ్య పరిస్థితి కూడా బాలేదని ఆయన ఈ విషయం ముఖ్యమంత్రి వర్యులు చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ సంబంధిత మంత్రివర్యులు పై అధికారులు ఈ విషయం గమనించి. తగు న్యాయం చేయగలరని సీనియర్ అసిస్టెంట్ సముద్రం ఆవేదన వ్యక్తం చేశారు రిజిస్టర్ పురుషోత్తం వివరాలు అడగా పురుషోత్తం మాట్లాడుతూ నేను నాలుగు నెలలు బ్లడ్ రెస్ట్ లో ఉన్నాను ఈ జీతానికి ఆపడానికి కారణం నేను కాదని నాకు ఎటువంటి సంబంధం లేదని ఈ జీతం విషయం పై అధికారులకు పలుమార్లు రాశాను అని ఆయన అన్నారు

## అంగన్వాడి కేంద్రం లో సరుకులు పంపిణీ



**మునగపాక ఫిబ్రవరి 5 మేజర్ న్యూస్**

మండల కేంద్రమైన మునగపాక గ్రామపంచాయతీ పరిధిలో గల అంగన్వాడి కేంద్రంలో సరుకులు సర్పంచ్ దిమ్మల అప్పారావు చేతుల మీదగా గర్భిణీ స్త్రీలకు పంపిణీ చేశారు,,ప్రతి నెల 5వ తేదీన పిల్లల యొక్క అవగాహన సందస్సు మరియు గర్భిణీలకు ప్రతి నెల అంగన్వాడి కేంద్ర సరుకులు పాలు గుడ్లు పప్పు దినుసులతో సహా వాళ్లకి అందజేయడం వాళ్ళ యొక్క తల్లిదండ్రులకు అడగడం జరిగింది అంగన్వాడి అంగన్వాడి టీచర్ పిల్లల యొక్క బాగా చూసుకుంటున్నారని వారు పిల్లలు చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచ్ దిమ్మల అప్పారావు మాట్లాడుతూ అంగన్వాడి పరిధిలో ఉన్న అర్హత కలిగిన గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, సరుకులు సక్రమంగా పంపిణీ అవుతున్నాయా లేదా అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ నెంబర్ వన్ స్కూల్ హెచ్ఎం పిల్లలు పాల్గొన్నారు

## యాప్.ల పని భారంపై ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళాం




**రామభద్రపురం మేజర్ న్యూస్**

ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను ఇప్పటికే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకు వెళ్ళామని ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చెన్నుపాటి మంజుల తెలిపారు విజయనగరం జిల్లా రామభద్రపురం మండలం లో బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడారు ముఖ్యంగా ఉపాధ్యాయులు ఈ యాప్. వలన ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దీనివలన బోధనలో ఉపాధ్యాయులు దృష్టిచారించలేకపోతున్నారని అన్నారు అలాగే నాణ్యమైన విద్యను అందించడానికి ఉపాధ్యాయులకు అవకాశం కల్పించాలని అన్నారు 117 జీవో ని తెలుగు ఇంగ్లీష్ రెండు మధ్యమాలు ఉండాలని తెలిపారు 45 మంది విద్యార్థుల సంఖ్య దాటితే రెండు సెక్షన్లు ఉండాలని కోరారు ఏపీటీఎఫ్ గత 7 దశాబ్దాలుగా ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారానికి ఆలు పెరగని పోరాటం చేస్తుందని నిబద్ధత ఉద్యమాలు పునాదిగా ఏర్పడిన ఈ సంఘం ఎన్నో సమస్యలు పరిష్కారానికి కృషి చేసిందని తెలిపారు మంజులను ప్రశ్నించిన ఉపాధ్యాయులు సరండ్ లీవులుక్రెడిట్ కార్డు లేదని ఇంత చిన్న విషయానికి కూడా ఉద్యమాలు చేయాల అని ఉపాధ్యాయుడు ఆమెను ప్రశ్నించారు గత ప్రభుత్వం మాదిరిగా ఈ ప్రభుత్వం కూడా ఉపాధ్యాయులు పెన్షన్ సమస్యలు పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు పెన్సర్లకు ఏరియర్స్ రావడంలేదని వీటిపై రోడ్ మ్యాప్ ఏమైనా ఉందా ఉపాధ్యాయులకు జీతాలు తప్ప ఇతర అల్విన్సులు అందడం లేదని దీనివలన తమ పిల్లలు చదువులు పెళ్లిళ్లకు ఇబ్బందులు పడుతున్నామని ఆమె దృష్టికి తెచ్చారు

## తాగునీటి కల్పించాలని ఎంపీడీవో కు వినతి.

**దుంబ్రిగుడ, ఫిబ్రవరి 5 మేజర్ న్యూస్:-**



గుంటసీమ పంచాయతీ సరియా వలస గ్రామంలో సురక్షితమైన తాగునీటి సౌకర్యం కల్పించాలని కోరుతూ స్థానిక గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఆ గ్రామస్తులు బుధవారం ఎంపీడీవో ప్రేమ్ సాగర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు టి సూర్యనారాయణ మాట్లాడుతూ ఆ గ్రామంలో తాగునీటి సౌకర్యం లేక గ్రామస్తులు పొలంలోని గడ్డ నీటిని సేకరించి ఉపయోగిస్తున్నారన్నారు. కలుషితమైన నీటిని ఉపయోగించడం వల్ల వ్యాధుల బారిన పడి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు.పలు మార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు తక్షణమే అధికారులు స్పందించి గ్రావిటీ పథకం మంజూరు చేసి సురక్షితమైన తాగునీరు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం మండల నాయకుడు పి తిలక్, టి రామదాస్, శ్రీనివాసరావు,ఆ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో శ్రీ కన్యకా పరమేశ్వరి సామూహిక లక్ష తులసి నామ అర్చనలు.

## -రెండవరోజు వేడుకగా శతజయంతి ముగింపు ఉత్సవాలు.





**అనకాపల్లి, ఫిబ్రవరి 5, మేజర్ న్యూస్:**

పట్టణంలో ప్రసిద్ధి చెందిన శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఆధ్వర్యంలో అమ్మవారి శతజయంతి ముగింపు ఉత్సవాలలో భాగంగా బుధవారం శ్రీ జనార్ధన స్వామి సామూహిక లక్ష తులసి నామ అర్చన, అష్టోత్తర శత శాస్త్ర నామార్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు మందపాటి సునీత జానకిరామరాజు, జాజుల ప్రసన్నలక్ష్మి రమేష్ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించగా ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రతిష్ట జయంతి ఉత్సవాల చైర్మన్ కోరుకొండ బుచ్చిరాజు, కో చైర్మన్ డాక్టర్ గ్రంధి శేఖు కుమార్, ఆలయ అధ్యక్షులు బిళ్ళపాటి కృష్ణ కుమార్, కార్యదర్శి కొరుపోలు జగదీశ్వరరావు, కోశాధికారి శ్రీధరాల సోమరాజు, ఉపాధ్యక్షులు వుప్పల రవి రామ్ జవహర్, సహాయ కార్యదర్శి గ్రంధి వి. వి.యుఎస్.మాణిక్యం, ఉత్సవ కమిటీ చైర్మన్ వుప్పల శ్రీనివాసరావు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కొత్త అంబులెన్స్..

## -అంబులెన్సులను ప్రారంభించిన జిల్లా కలెక్టర్



**కొయ్యూరు ఫిబ్రవరి 5మేజర్ న్యూస్ :**

ప్రముఖ సినీ నటుడు సోనూసూద్ కు చెందిన సోనూసూద్ ఫౌండేషన్ వితరణ చేసిన రెండు అంబులెన్సులను జిల్లా కలెక్టర్ ఎ. ఎస్ . దినేష్ కుమార్ బుధవారం కలెక్టర్ నుండి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోనూసూద్ ఫౌండేషన్ రూ. 26 లక్షల విలువైన రెండు అంబులెన్సులను అల్లూరి సీతారామరాజు జిల్లాకు కేటాయించారని చెప్పారు. పాడేరు డివిజన్ పరిధిలోని రూడ కోట, రాజేంద్రపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు కేటాయించాలని అధికారులకు సూచించారు. నిరంతరం అంబులెన్సులు అందుబాటులో ఉండాలని చెప్పారు. అత్యవసర సమయంలో రోగులకు వైద్య సేవలు అందించడానికి వినియోగించాలని స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె. పద్మలత, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. జమాల్ బాషా, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరిండెంట్ డా. విశ్వమిత్ర, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడులను కాపాడుకోవాలి

## -యు టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వెంకటేశ్వర్లు



**తగరపువలస, ఫిబ్రవరి 05, మేజర్ న్యూస్ :**

ప్రభుత్వ బడులను కాపాడు కోవాలని యు.టి. ఎఫ్. రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులకు పిలుపు నిచ్చారు. స్థానిక సి. ఐ. టి. యు. కార్యాలయం ఆవరణలో బుధ వారం సాయంత్రం ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత ప్రభుత్వం తీసుకొచ్చిన 117 జి ఓ వల్ల ప్రాథమిక పాఠశాల వ్యవస్థను చిన్నాభిన్నం చేశారని, ఇప్పుడేమో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆదర్శ పాఠశాలల ఏర్పాటు పేరుతో ప్రాథమిక పాఠశాల లను బలహీన పరిచే చేసే ప్రయత్నం జరుగుతుందని విమర్శించారు. పేద విద్యార్థులను ప్రభుత్వ బడులకు దూరం చేసే ప్రభుత్వ ప్రయత్నాలను,ఆయా పాఠశాలల తల్లి దండ్రుల తో కలిసి ఉపాధ్యాయులు తిప్పికొట్టాలని కోరారు. ప్రభుత్వ బడుల పై తల్లి దండ్రుల కు మరింత నమ్మకం పెంచేలా మన కృషి ఉండాలని ఉపాధ్యాయులకు స్పష్టం చేశారు.ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం పి డి ఎఫ్ గత 17 ఏళ్లుగా చేస్తున్న కృషి, జరుపుతున్న ఐక్య పోరాటాలను వివరించారు.ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఉపాధ్యాయ ఉద్యమ అభ్యర్థి కోరెడ్ల విజయ గౌరిని తొలి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఉపాధ్యాయులందరినీ కోరారు.యు టీఎఫ్ రాష్ట్ర అధ్యయనకమిటీ సభ్యులు డి. రాము,జిల్లా ప్రధాన కార్యదర్శి టి. ఆర్. అంబేద్కర్, అధ్యక్షులు దాసరి నాగేశ్వర రావు, గౌరవాధ్యక్షులు ఎ పైడిరాజు, కార్యదర్శి ఉప్పాడ రాము, మండల కమిటీ అధ్యక్షులు సి హెచ్ వి సంతోష్, ప్రధాన కార్యదర్శి ఎల్ ఏ శ్రీనివాస్, సిఐ టి యు నాయకులు ఆర్ ఎస్ ఎన్ మూర్తి, ఎస్ అప్పల నాయుడు తది తరులు పాల్గొన్నారు.

## నూతన ఏపీవో శ్రీనివాస్ చీడిపాలెం ఉపాధి పనులు పర్యవేక్షణ.



**కొయ్యూరు : ఫిబ్రవరి 5 మేజర్ న్యూస్**

నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఏపీవో శ్రీనివాస్ చీడిపాలెం పంచాయతీలో గల ఉపాధి పనులను సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూలీల హాజరు అలాగే పని జరిగే తీరును పర్యవేక్షించారు. అనంతరం మండల కేంద్ర కార్యాలయంలో టి ఏ లు మరియు ఎఫ్ఏ లతో రివ్యూ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో నూతన ఏపీవో శ్రీను వాసు మాట్లాడుతూ... పనులు అడిగిన ప్రతి ఒక్క 18 సంవత్సరాలు నిండిన వారికి జాబు కార్డు మంజూరు చేయాలని, దీనికిగాను పని కోరిన వారికి ఆధార్ కార్డు మరియు బ్యాంక్ అకౌంట్ పత్రాలు ఉండాలని సూచించారు. అదేవిధంగా ఉపాధి పనులు కలపనలో అలసత్వం వహించినా మస్టర్లు వేసే విషయంలో అవకత అవకలకు పాల్పడినా శాఖా పరమైన చర్యలు తప్పవంటూ హెచ్చరించారు.

# విల్సన్ పేట జీవీఎంసీ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన డైట్ అధ్యాపకుడు తినాధరావు



**తగరపువలస, ఫిబ్రవరి 05, మేజర్ న్యూస్ :**

స్థానిక జి వి యం సి ప్రాథమిక పాఠశాల విల్సన్ పేట ను డైట్ అధ్యాపకుడు సారిపల్లి త్రినాధరావు సందర్శించారు. ఛాత్రోపాధ్యాయులు ప్రదర్శించిన బోధనాభ్యాసన సామాగ్రిని పరిశీలించారు. డైరీ,పాఠ్య ప్రణాళికలు, టీచింగ్ నోట్స్ పరిశీలించి సలహాలు, సూచనలు ఇచ్చారు. వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. విద్యార్థులతో ఆంగ్లంలో సంభాషించాలని తెలియజేశారు. పాఠశాల పరిసరాలు బాగున్నాయని ఉపాధ్యాయులను అభినందించారు. ఛాత్రోపాధ్యాయుడు వరప్రసాద్ చెప్పిన మహాభారత్ పాఠ్యాంశాన్ని పరిశీలించి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎల్. భవాని,జె. ఈశ్వరమ్మ ఛాత్రోపాధ్యాయులు లాలాఖాన్, దిలీప్, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అవంతిలో గో-కార్ట్ డిజైన్ మరియు ఫాబ్రికేషన్ పై వర్క్‌షాప్



**తగరపువలస, ఫిబ్రవరి 05, మేజర్ న్యూస్ :**

అవంతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (అటానమస్ ) కళాశాలలో మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం వారు ఫిబ్రవరి 6 నుండి ఫిబ్రవరి 8, 2025 వరకు గో-కార్ట్ డిజైన్ మరియు ఫాబ్రికేషన్‌పై మూడు రోజుల పాటు వర్క్‌షాప్‌ను నిర్వహిస్తామన్నారు. చట్రం రూపకల్పన, ఫాబ్రికేషన్ టెక్నిక్స్, ట్రబుల్ షూటింగ్ మరియు గో-కార్ట్ పోటీలకు సన్నాహాలలో విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం వర్క్‌షాప్ లక్ష్యం. ఈ కార్యక్రమం నైపుణ్య అభివృద్ధి మరియు ఆచరణాత్మక అభ్యాసానికి విలువైన వేదికగా నిలుస్తుందని వర్క్‌షాప్ పోస్టర్‌ను మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం యొక్క అధ్యాపకుల సమక్షంలో ప్రిన్సిపాల్ డాక్టర్ బి. మురళీకృష్ణ గారు డైరెక్టర్ ఏ. చంద్రశేఖర్ గారు హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ డాక్టర్ సిహెచ్. సురేష్ గారు వర్క్ షాప్ కోఆర్డినేటర్ డాక్టర్ షరీఫ్ గారు మరియు అధ్యాపకులు పాల్గొన్నారుఈ సందర్భంగా మాట్లాడుతూ, డాక్టర్ బి. మురళీకృష్ణ గారు సైద్ధాంతిక జ్ఞానం మరియు పరిశ్రమ అవసరాల మధ్య అంతరాన్ని తగ్గించడంలో ఇటువంటి వర్క్‌షాప్‌లు ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ఈ చేతుల మీదుగా శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించడంలో విభాగం చేసిన ప్రయత్నాలను ఆయన ప్రశంసించారు. డాక్టర్ ఎ. చంద్ర సేఖర్ గారు కూడా గో-కార్ట్ కల్పనలో చురుకుగా పాల్గొనడానికి మరియు ఆచరణాత్మక నైపుణ్యాలను పొందటానికి విద్యార్థులను ప్రోత్సహించారు.

## జీవీఎంసీ 2వ వార్డు లో మెగా రక్తదాన శిబిరం



**తగరపువలస, ఫిబ్రవరి 05, మేజర్ న్యూస్ :**

భీమిలి జీవీఎంసీ 2వ వార్డు లో ఉన గొల్లలపాలెం గ్రామంలో వరున్స్ ఫిజికల్ ఎడ్యుకేషన్ డీఎస్సీ కోచింగ్ సెంటర్ లో హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో జరిగిన మెగా రక్తదాన శిబిరంలో తలసేమియా వ్యాధితో బాధపడుతున్న పిల్లల కోసం స్వచ్ఛందంగా 76 మంది రక్తదానం చేసి న్యూలైఫ్ బ్లడ్ సెంటర్ ఎంవిపి కోలని వారికి అందించడం జరిగింది. కార్యక్రమంలో భీమిలి జనసేన పార్టీ ఇన్చార్జి డాక్టర్ పంచకర్ల సందీప్ , హెల్పింగ్ హాండ్స్ ఫౌండర్ ఉమ్మడి కృష్ణ జిల్లా జనసేనా పార్టీ అధికార ప్రతినిధి మరీదు శివరామకృష్ణ , భీమిలీ బూత్ కన్వీనర్ శేఖర్ శ్రీను బాబు,జిల్లా నాయకులు బి.వి కృష్ణయ్య,2వ వార్డ్ ప్రెసిడెంట్ నీలపు శంకర్ రెడ్డి, 3వ వార్డ్ ప్రెసిడెంట్ ఎ.దివాకర్ , వరున్స్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూట్ ఫౌండర్ మరియు డైరెక్టర్ లావేటి వరుణ్ గాంధీ, హెల్పింగ్ హాండ్స్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు యవర్న శేఖర్, వైస్ ప్రెసిడెంట్ సామంతపూడి చైతన్య, విశాఖపట్నం హెల్పింగ్ హాండ్స్ అధ్యక్షులు మోహన్ కృష్ణ, ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా హెల్పింగ్ హాండ్స్ వైస్ ప్రెసిడెంట్ శైల పద్మరాజు,2వ వార్డు నాయకులు వెంకట్ రావు గారు (చిన్న),నలం నాగేశ్వర రావు, మరియు ఇతరు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ నిర్మూలనపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిద్దాం: వైద్యులు



**నక్కపల్లి ఫిబ్రవరి 5, మేజర్ న్యూస్:-**

సమాజంలో క్యాన్సర్ విస్తరించకుండా తీసుకోవలసిన జాగ్రత్త చర్యలు పైన ప్రతి ఒక్కరిలో అవగాహన కల్పించే విధంగా కృషి చేయాలని వైద్యులు ఏ. జయలక్ష్మి కోరారు. నక్కపల్లి మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు జరిగిన కార్యక్రమంలో క్యాన్సర్ వ్యాధిని విస్తరించకుండా ఏ విధమైన చర్యలు తీసుకోవాలని దానిపై పలు సూచనలు చేశారు. నక్కపల్లి మండలం లో వెలుగు ఆఫీసు నందు వి ఓ ఏ లకు ,ఈ సి సభ్యులు కి క్యాన్సర్ పై అవగాహన ఏ విధంగా కల్పించవచ్చు అనేదానిపై పలు వివరాలు తెలియజేశారు. ఐ సి టి సి కౌన్సిలర్ రవణమ్మ చెస్ట్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్,ఓరల్ క్యాన్సర్(నోటి క్యాన్సర్) పై పూర్తి స్థాయిలో అవగాహన కల్పిస్తూ ఏ విధంగా వాటి లక్షణాలు ఉంటాయి చెప్పారు. ఏపీఎం శ్రీనివాసరావు ఏఎన్ఎంలు ఉన్నారు.

# శ్రీనివాసులనాయుడిని గెలిపించాలని ప్రచారం



**దుంబ్రిగుడ, ఫిబ్రవరి 5, మేజర్ న్యూస్:-**

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న గాదె శ్రీనివాసులనాయుడిని గెలిపించాలని ప్రచారం పీఆర్టీయూ నాయకులు ప్రచారాన్ని నిర్వహించారు. ఆ సంఘం మండల అధ్యక్షుడు లక్ష్మయ్య ఆధ్వర్యాన ప్రభుత్వ ఉన్నత, బాలుర గిరిజన ఆశ్రమ, కేజీబీవీలో విస్తత ప్రచారాన్ని చేపట్టారు. . జిల్లా ప్రధాన కార్యదర్శి అప్పలరాజు మారోమారు ఆయనకు మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించి ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన కోరారు. ఆ సంఘం నాయకులు చిన్నిబాబు, నాగేశ్వరరావు, మండల కార్యదర్శి శ్రీను, కృష్ణ, సూరిబాబు, లైకోన్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారత లక్ష్యంగా వన్ స్టాప్ సెంటర్

**-జిల్లా స్త్రీ శిశు,సంక్షేమ శాఖ పి డి డాక్టర్ టి కనకదుర్గ ఆదేశాల మేరకు సదస్సు -వన్ స్టాప్ సెంటర్ పై విద్యా ర్థులకు అవగాహన సదస్సు-పాల్గొన్న జడ్పీహైస్కూల్ హెచ్ఎం ఎస్ ఎల్ పాత్రుడు**





**గరుగుబిల్లి, ఫిబ్రవరి5, మేజర్ న్యూస్:**

మహిళా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళల భద్రత కోసం మరియు మహిళా సాధికారత లక్ష్యంగా నిర్వహిస్తున్న వన్ స్టాప్ సెంటర్ పై పార్వతీపురం మన్యం జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ టి కనకదుర్గ ఆదేశాల మేరకు మండల కేంద్రములోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల కు అవగాహన సదస్సు నిర్వహించా రు. ఈసందర్భంగా పార్వతీపురం మన్యం జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ టి కనకదుర్గ ఆదేశాల మేరకు వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా వన్ స్టాప్ సెంటర్ సేవలు, మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, గృహహింస ,బాల్యవివాహాలు, సైబర్ నేరాలు, వరకట్న వేధింపులు , పని చేసే ప్రదేశంలో మహిళలపై వేధింపు లు, రక్తహీనత, పర్సనల్ హైజానిక్, యాసిడ్ దాడులు, చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్, 1098, మహిళా హెల్ప్ లైన్ నెంబర్ 181, తదితర విషయాలపై అవగాహన కల్పించారు.ఈకార్య క్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ ఎల్ పాత్రుడు, సెంట్రల్ అడ్మినిస్ట్రేటర్ గంగవంశం శాంతికుమారి ,పల్లవి , కౌన్సిలర్ మరియు కేసు వర్కర్ భారతి, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ వి ప్రసాద్ హాస్పటల్ లో కంటి గాయం పై అవగాహన

**ఆరిలోవ, ఫిబ్రవరి 5, మేజర్ న్యూస్**



విశాఖ ఎల్ వి ప్రసాద్ ఐ హాస్పిటల్ లో కంటి గాయాలపై బుధవారం అవగాహన సదస్సును నిర్వహించారు. కంటిలో ఏదైనా నలుసు పడితే కాంతిని రుద్ద వద్దు అలా చేస్తే అది మరింత లోతుకు వెళ్లి కంటికి గాయం అవుతుంది. అందువలన కంట్లో ఏదైనా పడితే కంటిని నీటితో కడిగే ప్రయత్నం చేయండి. అలా చేసిన తర్వాత ఉపశమనం కలగక బాధిస్తుంటే వెంటనే నేత్ర వైద్యులను సంప్రదించాలని ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య నిపుణులు డాక్టర్. బషీర్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒకోసారి "చిన్న కంటి గాయం కూడా దీర్ఘకాలిక పరిణామాలను దారితీస్తాయి అన్నారు. సకాలంలో సరియైన చర్యలు చేపట్టడం ద్వారా గాయాలు నివారించ వచ్చును మరియు దృష్టిని కాపాడవచ్చును. కంటి గాయాలలో కొన్నిటి గురించి ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఎల్ వి ప్రసాద్ వైద్య నిపుణులు, రోగులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

## - సిఎఫ్ఎల్ కోఆర్డినేటర్ చిగురుపల్లి వెంకటేష్

<u>ఆమదాలవలస రూరల్, ఫిబ్రవరి 5, మేజర్ న్యూస్</u>

సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సి ఎఫ్ ఎల్ కోఆర్డినేటర్ చిగురుపల్లి వెంకటేష్ (చిన్ను ) అన్నారు.ఆమదాలవలస మండలంలోని దూసి గ్రామంలో యూనియన్ బ్యాంక్ వారి సౌజన్యంతో ఎస్ ఎస్ టి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పొదుపు ప్రాముఖ్యతను తెలుసుకొని పొదుపు చేయాలని అన్నారు. బ్యాంకు నుండి ఫోన్ చేస్తున్నామని ఎవరైనా ఫోన్ చేసి ఏటీఎం పిన్ కార్డు బ్యాంకు అకౌంటు వివరాలను అడిగితే అటువంటి వారికి వివరాలు చెప్పవద్దని సూచించారు. బ్యాంకు అధికారులు ఎవరు చరవాణి కి ఫోన్లు చేసి వివరాలు అడగరని తెలిపారు. ఏటీఎం కార్డు వలన ప్రజలకు కలిగే ప్రయోజనాలను వివరించారు. అలాగే డిజిటల్ పేమెంట్స్ వ్యవస్థ




గురించి వివరిస్తూ నగదు రహిత లావాదేవీలను కొనసాగించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి జీవన్ జ్యోతి యోజన పథకాన్ని 18 నుండి 50 సంవత్సరాల లోపు వారికి వర్తిస్తుందని సంవత్సరానికి 436 రూపాయలు ప్రీమియం చెల్లించాలని తెలిపారు. ఎవరైనా సహజ మరణం పొందితే 2 లక్షల రూపాయలు బీమా వర్తిస్తుందని తెలిపారు. అలాగే ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకం 18 సంవత్సరాల నుండి 70 సంవత్సరాలు లోపు వయసు వారికి వర్తిస్తుందని సంవత్సరానికి ?20 ప్రీమియం చెల్లించాలని ప్రమాదవశాత్తు ఎవరైనా మరణిస్తే రెండు లక్షల రూపాయలు వర్తిస్తాయని అన్నారు. ఎవరైనా సైబర్ మోసాలకు గురైనప్పుడు 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు, ఇంటిగ్రేటెడ్ అంబుడ్స్మెన్ టోల్ ఫ్రీ నెంబర్ 14448 నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ టి జిల్లా కోఆర్డినేటర్ ఎ. హరినాథ్, సి ఎఫ్ ఎల్ సిబ్బంది బొడ్డేపల్లి చంద్రశేఖర్, ఫీల్డ్ అసిస్టెంట్ కె. సంతోషి కుమారి, తదితరులు పాల్గొన్నారు.

# పదవతరగతి లో డి ఇ గ్రేడ్ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి

## ప్రాజెక్టు అధికారి సి. యశ్వంత్ కుమార్ రెడ్డి

<u>సీతంపేట ఫిబ్రవరి 5మేజర్ న్యూస్</u>



ప్రాజెక్టు ఆఫీసర్ సి .యశ్వంత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యం లో ప్రధానోపాధ్యయులు,ప్రిన్సిపాల్ లతో జరిగిన సమావేశంలో డి ఇ గ్రేడ్ విద్యార్థులు సి గ్రేడ్ లో చేరడానికి ప్రత్యేక తర్ఫీదు సబ్జెక్టు టీచర్లు ఇవ్వాలని .వెనుకబడిన విద్యార్థులను టీచర్లు కు దత్తత ఇవ్వాలని సబ్జెక్టు లో నిపుణులైన ఉపాధ్యాయులు చే సులభంగా పాస్ అయ్యే 50మార్క్ లు కు ప్రశ్నలు తయారు చెయ్యాలని. స్టడీ హవర్స్ పక్కగా నిర్వహించాలనిఉత్తమ ప్రతిభ కనపరిచిన పాఠశాలకు ప్రోత్సాహక బహుమతులు ఇస్తామని విద్యార్థుల ఆరోగ్యం పై,అందించే ఆహారం ప్రత్యేక శ్రద్ధ వహించాలని పాఠశాల నిర్వహణలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పీఓ చెప్పారు.ఈ కార్యక్రమం లో ఏ పీఓ చిన్నబాబు, డిడి అన్నదొర,డిప్యూటీ డి ఈ ఓ కె ఆర్ ప్రసన్న కుమార్ కుమార్ ఏ టి డబ్ల్యూ ఓ మంగవే ణి , పి ఎం ఆర్ సి సిబ్బంది, డిడి సెక్షన్ అధికారులు, హెచ్ ఎం లు చెంద్ర రావు, నారాయుడు, ఉమావాణి, వసంత లక్ష్మి, సుందర్ రావు, శ్రావని, శారద, శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.



# జాబ్ మేళాలో 30 మంది ఎంపిక

<u>సీతంపేట ఫిబ్రవరి 5మేజర్ న్యూస్</u>

సీతంపేట ఐటిడిఏ ఆధ్వర్యంలో బుధవారం జాబ్ వై టి సి లో మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళాకు 90 అభ్యర్థులు హాజరయ్యారు. వీరికి కంపెనీ ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించి 30 మందిని ఎంపిక చేశారు. ఎంపికైన వారు హైదరాబాద్ లో ఉద్యోగాలు చేయవలసి ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో స్కిల్ కాలేజ్ కోఆర్డినేటర్ వెంకట రమణ, కంపెనీల హెచ్ ఆర్ లు సంతోష్, శేఖర్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.




# నియోజవర్గంలో సమస్యల పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకుంటాం :ఎమ్మెల్యే శంకర్

<u>శ్రీకాకుళం టౌన్, ఫిబ్రవరి 05, మేజర్ న్యూస్:</u>

శ్రీకాకుళం నియోజకవర్గంలో సమస్యల పరిష్కారానికి తక్షణమే చర్యలు తసుకుంటామని, ఆయాశాఖ అధికారులకు సమస్యను వివరించి పరిష్కరించమని ఆదేశించామని శాసనసభ్యులు గొండు శంకర్ తెలిపారు. నియోజకవర్గ తన కార్యాలయంలో కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. శ్రీకాకుళం రూరల్ మండలం గార మండలం పట్టణం నుంచి వచ్చిన ఫిర్యాదారుల నుంచి ఫిర్యాదు సేకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు సమస్యలను నేరుగా కార్యాలయాన్ని తెలియజేయాలని తమ దృష్టికి తీసుకువస్తే ఆయా శాఖ అధికారులకు సమాచారం ఇచ్చి సమస్య పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇప్పటికే నియోజకవర్గ ప్రజలకు ప్రజా దర్బార్ ద్వారా అనేక సమస్యలు పరిష్కరించమని అందువల్ల ప్రజలు నేరుగా వారి సమస్యలు తెలియజేయాలని సూచించారు ఈ సందర్భంగా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని, అధికారులకు సమాచారం ఇచ్చి పరిష్కరించమన్నారు .



# రథసప్తమి వేడుకలు ఘనంగా నిర్వహించడంలో వారి కృషి అమోఘం

**- కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్రమంత్రి అచ్చెన్నాయుడు కృషితో ఇది సాధ్యమైంది**

**-అధికారుల పనితీరు అభినందనీయం - త్వరలో అరసవల్లి, శ్రీకూర్మం రూపురేఖలు మారుస్తాం**

**- విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే గొండు శంకర్**

<u>శ్రీకాకుళం టౌన్, ఫిబ్రవరి 05, మేజర్ న్యూస్:</u>

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అరసవల్లి సూర్యనారాయణస్వామి దేవాలయంలో రథసప్తమి ఉత్సవాలు కన్నుల పండుగా, అత్యంత వైభవంగా పూర్తిస్థాయిలో సక్సెస్ కావడంలో జిల్లా అధికారుల కృషి ఎంతో ఉందని, అందువల్లే ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించగలిగామని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ రథసప్తమి వేడుకలకు గతంలో ఎన్నడూ లేని విధంగా వివిధ ప్రాంతాల నుంచి 1.20 లక్షల మంది భక్తులు స్వామివారిని దర్శించుకోవడం, ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రశాంతంగా స్వామివారిని దర్శించుకోవడం అత్యంత శుభసూచకమైన ఘట్టమని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ రథసప్తమి ఉత్సవాలను రాష్ట్ర పండుగగా చేయడం, కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి కింబరావు అచ్చెన్నాయుడు కృషితో ఇది సాధ్యమైందని తెలిపారు. నిరంతర పర్యవేక్షణతో అటు అధికారులు, ఇటు ప్రజాప్రతినిధులు విధులు నిర్వహించడంతో వేడుక సక్సెస్ అయిందన్నారు. రాబోయే రోజుల్లో ఈ దేవాలయాన్ని సర్వాంగ సుందరంగా తయారుచేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. ప్రసాదం స్కీం కింద డిపిఆర్ కూడా తయారైందని, ఈ స్కీం ద్వారా రాష్ట్ర పర్యాటక కేంద్రాలుగా అందరూ దర్శించుకునే విధంగా అరసవెల్లి పుణ్యక్షేత్రం, శ్రీకూర్మం శ్రీకూర్మనాధుని దేవాలయం రూపురేఖలు మారుతాయని, ఆ దిశగా అడుగులు వేస్తున్నట్టు చెప్పారు. కూటమి ప్రభుత్వంలో ఈ రాష్ట్రపండగ జిల్లాలో మూడు రోజులపాటు నిర్వహించామని, సాంస్కృతిక




కళారూపాలు, క్రీడలు, వివిధ రకాల కళాజాతరలో ఏర్పాటు చేశామని, ప్రజలకు కనువిందు చేయగలిగామని తెలిపారు. చిన్న చిన్న పొరపాట్లు గుర్తించి రాబోయే రోజుల్లో జరిగే. ఉత్సవాలకు భక్తులకు పూర్తిస్థాయిలో ఇబ్బందులు లేకుండా స్వామివారిని దర్శించుకునే చర్యలు తీసుకుంటున్నామన్నారు. శ్రీకాకుళం నియోజకవర్గాన్ని సర్వాంగ సుందరంగా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తున్నామని, ఇప్పటికే పెద్దపాడు రోడ్డు, పట్టణంలోని డివైడర్లు, మురుగు కాలువలు, డ్రైనేజీ వ్యవస్థ.. ఇలా మౌలిక సదుపాయాలు కల్పించగలుగుతున్నామని, ఇంకా ఎన్నో అభివృద్ధి పథకాలకు రూపకల్పన చేశామని తెలిపారు. విలేకరుల సమావేశంలో పాండ్రంకి శంకర్ పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించే నాయకుడినే ఎన్నుకోవాలి

**ఐక్యంగా ఉద్యమాలు చేస్తేనే సమస్యలు పరిష్కారం ఏపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చెన్నుపాటి మంజుల**

<u>రామభద్రపురం, ఫిబ్రవరి 5, మేజర్ న్యూస్</u>

శ్రీకాకుళం విజయనగరం విశాఖపట్నం ఉపాధ్యాయ నియోజకవర్గము నుండి శాసన మండలి కి పోటీ చేయుచున్న పాకలపాటి రఘువర్మకు మీ మొదటి ప్రాధాన్యత ఓటునిచ్చి గెలిపించాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చెన్నుపాటి మంజుల అన్నారు బుధవారం రామభద్రపురం %ఓ జూ ష్ట ం% హైస్కూల్లో పాఠశాల ఉపాధ్యాయులతో మాట్లాడుతూ సుమారుగా గత 77 సంవత్సరాలు నుండి ఏపీటీఎఫ్ ఉపాధ్యాయుల సమస్యల కోసం పోరాటం చేస్తోంది అని గత ప్రభుత్వం కనీసం ఉపాధ్యాయుల సమస్యలు వినీదే కాదని నేటి ప్రభుత్వం సమస్యలను వింటున్నాము పరిష్కరిస్తాము అని అంటుందని ప్రభుత్వ పాఠశాలను నిర్వీర్యం చేయకుండా బలోపేతం చేయడానికి ప్రభుత్వాలు కృషి చేయాలని ఆమె అన్నారు కోవిడ్ టైంలో రఘువర్మ సుమారుగా 500 మంది




ఉపాధ్యాయులు ఇళ్ల వద్దకు వెళ్లి వాళ్ల సమస్యలను తెలుసుకొని వెంటనే పరిష్కరించారని గత ఐదున్నర సంవత్సరాలలో ఉపాధ్యాయుల వాణిని శాసనమండలిలో నిర్భయంగా వినిపిస్తున్నారని తద్వారా పలు సమస్యలు పరిష్కరించారు అని ఆమె అన్నారు కావున రఘువర్మకు మొదటి ప్రాధాన్యత ఓటునిచ్చి గెలిపించాలని ఆమె అన్నారు ఈ సందర్భంగా ఆమె ఉపాధ్యాయుల పలు సమస్యలను తెలుసుకొని పలు సూచనలు సలహాలు ఆమె ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు ఏపీటీఎఫ్ జిల్లా సాహియా అధ్యక్షులు జే హెచ్ సి రాజు మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న ముఖ్య సమస్యలను ఏపీటీఎఫ్ గుర్తించిందని పాలకవర్గల పై ఒత్తిడి తెచ్చి ఈ సమస్యలన్నీ పరిష్కరించే విధంగా ఏపీటీఎఫ్ అలు పెరగని పోరాటం చేస్తుందని అన్నారు పార్టీలకు అతీతంగా అందరి సమస్యలపై రఘువరన్ ఎన్నుకల్లో గెలిపించి శాసన మండలిలో ఉపాధ్యాయులు సమస్యలపై తలమెత్తే విధంగా అవకాశం కల్పించాలని కోరారు ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి శ్రీనివాసరావు జిల్లా గౌరవ అధ్యక్షులు బి జోగినాయుడు బొబ్బిలి మండల శాఖ అధ్యక్షులు సిహెచ్ ప్రవీణ్ కుమార్ పాఠశాల ఉపాధ్యాయులు అందరూ పాల్గొన్నారు

# మార్చి 8 జాతీయ లోక్ అదాలత్

**లోక్ అదాలత్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోండి**

**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, ఛైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జూనైద్ అహ్మద్ మౌలానా**

<u>శ్రీకాకుళం టౌన్, ఫిబ్రవరి 05, మేజర్ న్యూస్:</u>

రానున్న లోక్ అదాలత్ ను ప్రజలు ఉపయోగించుకోవాలని వారి వారి న్యాయవాదులతో సమీక్షించి ఇరు పార్టీలు రాజీ మార్గాలను ఎంచుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జూనైద్ అహ్మద్ మౌలానా కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికారి సంస్థ వారి ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవఅధికారి సంస్థ వారు స్థానిక జిల్లా కోర్టు భవనం నందు రాబోవు




జాతీయ లోక్ అదాలత్ మార్చి 08 ను ఉద్దేశించి ప్రజలు రాజీ పడదగ్గ సివిల్, క్రిమినల్ కేసులు రాజీ చేసుకోవడానికి చక్కటి అవకాశం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి న్యాయ సేవాధికార సంస్థ ఆర్.సన్యాసి నాయుడు, న్యాయవాదులు పాల్గొన్నారు.

# కళ్లేపల్లిలో మెగా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

<u>లక్కవరపుకోట, ఫిబ్రవరి 05(మేజర్ న్యూస్ ):</u>

మండలంలోని కళ్లేపల్లి గ్రామంలో బుధవారం మెగా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభమైంది. ఈనెల 12,13 మాఘపౌర్ణమి రోజు జరగనున్న శ్రీ సదానందేశ్వర విజయకేశువ స్వామి వార్ల తీర్థ మహోత్సవం సందర్భంగా గ్రామ క్రికెట్ అసోషియేషన్ ఆద్వర్యంలో మెగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు.ఈ టోర్నీని జెడ్పీ హైస్కూలు చైర్మన్ బసనబోని అక్కునాయుడు చేతుల మీదగా ప్రారంబించారు. మొత్తం మూడు జిల్లాల నుండి 32 టీమ్ లు తమ పేర్లు నమోదు చేసుకున్నాయి.మొదటిరోజు కల్లేపల్లి–చందులూరు గ్రామాలమద్య పోటీ జరిగింది. ఇందులో చందులూరు జట్టు విజేతగా నిలిచింది.టోర్నీ మొత్తం విజేతగా నిలిచిన వారికి వ్యక్తిగత బహుమతులతో పాటు 10 వేలు ప్రైజ్ మనీ అందిస్తున్నట్లు గ్రామ క్రికెట్ అసోసియేషన్, పెద్దల కమిటీ తెలిపింది.





# టి.బి వ్యాధి నిర్మూలనకు అందరూ సహకరించాలి



<u>రామభద్రపురం, ఫిబ్రవరి 5, మేజర్ న్యూస్</u>

టి.బివ్యాధి నిర్మూలనకు అందరూసహకరించాలని స్టేట్ టిపిఎం కోఆర్డినేటర్ ఎస్. అరుణ కుమారి కోరారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వంద రోజులు టి.బి నివారణ అవగాహన కార్యక్రమంలో ప్రచార వాహనం పోస్టర్లను ఆవిష్కరణల భాగంగా ఆమె మాట్లాడుతూ టి.బి వ్యాధి అంటువ్యాధి వంటిదని, రెండు వారాలు మించి దగ్గు ఛాతిలో నొప్పి జ్వరం లక్షణాలు ఉన్నట్లయితే తప్పనిసరిగా తెలియజేయాలన్నారు. గ్రామాల్లో ప్రచార వాహనం ద్వారా అవగాహన కల్పించి ఎవరైనా టి.బివ్యాధిగ్రస్తులు ఉన్నట్లయితే తమ సిబ్బంది ద్వారా పరీక్షలు జరిపి మందులు ఇవ్వడం జరుగుతుందన్నారు. టి.బి వ్యాధికి వ్యతిరేకమైన పోషక ఆహారం అదే బలమైన ఆయుధం. టి.బివ్యాధిని దాచకూడదు ఓడించాలని వాళ్ళు నినాదాలు చేశారు పలు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో టిబి సూపర్వైజర్ ఆర్. శ్రీదేవి తాసిల్దార్ ఆకులసులోచన రాణి, ఎంపీడీవో రత్నం, సిసి బాలకృష్ణ , జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర మహాసభలు జయప్రదం చెయ్యండి

## - ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు రాజేంద్ర బాబు, లెనిన్ బాబు

<u>శ్రీకాకుళం టౌన్, ఫిబ్రవరి 05, మేజర్ న్యూస్:</u>

శ్రీకాకుళం జిల్లా రైతాంగ ఉద్యమ స్ఫూర్తితో జిల్లాలో మొదటి సారి నిర్వహిస్తున్న అఖిల భారత యువజన సమాఖ్య ( ఏ ఐ వై ఎఫ్) 22 వ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పరుచూరి రాజేంద్ర బాబు, ఎన్ . లెనిన్ బాబులు పిలుపు నిచ్చారు. స్థానిక ఎన్ ఆర్ దాసరి క్రాంతి భవన్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తాం అని చెప్పి, యువత ఓట్ల తో గద్దెనెక్కిన పాలకులు యువతకు ఇచ్చిన హామీలు మరచి వారి ప్రయోజనాలే అజెండా గా పాలన చేస్తూ యువత కలలను నాశనం చేస్తున్నారని విమర్శించారు. పాలకులకు బుద్ధి చెప్పాలి అంటే పోరాటాలే చరణ్యం అన్నారు. యువజన సమస్యల మీద ఎన్నో పోరాటాలు చేసిన చరిత్ర కలిగిన ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర మహాసభల్లో యువజన సమస్యల మీద చర్చించి ఒక నివేదిక తయారు చేయడం జరుగుతుందన్నారు. విద్య,వైద్యం ఉపాధి ఉద్యోగాల ప్రాథమిక హక్కుల పరిరక్షణ కోసం, నిరుద్యోగ సమస్యల పరిష్కారం కోసం ఈ సభల్లో చర్చించడం జరుగుతుందన్నారు. వెనుకబడిన ఉత్తరాంధ్ర , రాయలసీమ జిల్లాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేసి స్థానిక యువతకు 80 శాతం ఉద్యోగాలు కల్పించాలని, రాష్ట్రాల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగభృతి నెలకు రూ. 5 వేలు ఇవ్వాలని, విశాఖ ఉక్కు పరిశ్రమ పరిరక్షణ తో పాటు, కడప లో ఉక్కు పరిశ్రమ స్థాపించాలన్నారు. లౌకిక రాజ్య పరిరక్షణ, మతోన్మాదానికి వ్యతిరేకంగా, కార్పొరేట్ సంపద ప్రజలకు పునః పంపిణీ చేయాలని, మహిళలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలకు వ్యతిరేకంగా నిందితులను కఠినంగా శిక్షించాలని, అసమానతలు తొలగించాల నే తదితర నినాదాలతో ఈ మహాసభల లో పలు నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ మహాసభల్లో యువత పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మొజ్జాడ యుగంధర్, జిల్లా కార్యదర్శి కొన్న శ్రీనివాసరావు, ఏ ఐ ఎస్ ఎఫ్ నాయకులు అర్. అరవింద్ తదితరులు పాల్గొన్నారు.



# సిర్సువాడ, పారాపురంలో సిరిపురం పరామర్శలు



**కొత్తూరు ఫిబ్రవరి 05(మేజర్ న్యూస్ ):**
కొత్తూరు మండలంలో సిర్సువాడ, పారాపురం గ్రామాలలో ఇటీవల మరణించిన కుటుంబాల వారిని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు సిరిపురం తెజేశ్వరరాపరామర్శించారు.సిర్సువాడ గ్రామానికి చెందిన బీజేపీ క్రియాశీల చంగళ హిమగిరి తాత మిన్నారావు,పారాపురం గ్రామానికి చెందిన రాగోటి జోగారావు,లండ లచ్చుము కుటుంబీకుల్ని సిరిపురం తెజేశ్వరరావు పరామర్శించారు. మరణించిన వారిచిత్ర పటాలకు పూలామాలలు వేసి నివాళులుఅర్పిస్తూ వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని ప్రార్ధించారు.అన్ని వేళలా పార్టీ అండగా ఉంటుందనివారితో అన్నారు.ఆయన వెంట పాతపట్నంమండల బీజేపీ అధ్యక్షులు పడాల షణ్ముఖ రావు, కొత్తూరుమండల పార్టీ అధ్యక్షులు బూరాడ భాస్కర రావు,ఆర్ ఆర్ యస్ నేత పొగిరి రవి కుమార్ ,సర్పంచ్వి పోలినాయుడు, యంపిటిసి చంగళ దివ్య , దమయంతి, యండవ రవికుమార్, గోపాలకృష్ణ, అప్పలరాజు, పారాపురం బూత్ అధ్యక్షులు యండవతులసీ ,రేగేటి భాస్కరరావు, తూత శంకర రావు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎంపీపీ



**సారవకోట, ఫిబ్రవరి 5, మేజర్ న్యూస్**
బుడితి గ్రామానికి చెందిన టిడిపి నాయకులు గొల్లంగి మోహన్ రావు తండ్రి ఇటీవల మృతి పట్ల ఎంపీపీ కూర్మినాయుడు బుధవారం పరామర్శించారు ఈయనతో పాటు టిడిపి నాయకులు ఇప్పిలి ఆంజనేయ ప్రసాద్ ఎట్ రాజుల రమణ స్థానికులు కొల్లం అప్పారావు పొన్నానా రామకృష్ణ నిక్కు హరి సత్యనారాయణ ఈ పరామర్స్ లో పాల్గొన్నారు.

# రబి ఈ - పంట నమోదు పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి త్రినాధస్వామి

**నరసన్నపేట ఫిబ్రవరి 5 మేజర్ న్యూస్ :**



జిల్లా వ్యవసాయ అధికారి కె. త్రినాధ స్వామి నరసన్నపేట మండలం మడపాం రైతు సేవా కేంద్రం పరిధిలో రబి ఈ పంట సూపర్ చెకింగ్ నిర్వహించారు. రైతుల సర్వే నెంబర్లను అనుసరించి పంట పొలాలను పరిశీలన చేపట్టిన జిల్లా వ్యవసాయ అధికారి. రైతులందరూ వ్యవసాయ అధికారుల సూచనలతో నాణ్యమైన పంట సస్యరక్షణ చర్యలు చేపట్టి అధిక పలసాయాన్ని పొందాలని సూచించారు. వ్యవసాయదారుల సంక్షేమానికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని రైతులందరూ ఆన్లైన్ ద్వారా తమ పేర్లు నమోదు చేసుకుని ప్రభుత్వ అందించే వ్యవసాయ లబ్ధిని పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట వ్యవసాయ సంచాలకులు కె. రవీంద్ర భారతి , ఏ డి ఏ భవాని శంకర్, వ్యవసాయ అధికారిని కె. సునీత పలువురు రైతులు పాల్గొన్నారు.

# శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం ప్రథమ వార్షికోత్సవం

**సారవకోట, ఫిబ్రవరి 5, మేజర్ న్యూస్**



సారవకోట గ్రామం శ్రీ రామ పాత్రుని కోనేరు గట్టుపై ఉన్న శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయం ప్రథమ వార్షికోత్సవం ఫిబ్రవరి7 8 9 తేదీల లలో వార్షికోత్సవ మహొత్సవాలు జరుగును భక్తులు పాల్గొని జయప్రదం చేయాలని సారవకోట గ్రామానికి చెందినఆలయ ప్రతిష్ట ధర్మకర్తలు తులగాపు కామయ్య నరసమ్మ దంపతులు యొక్క కుమారులు సింహాచలము ద్రాక్షాయని దంపతులు ఆలయ నిర్మాణ ప్రధాన ధాత పాతపట్నం కు చెందిన అంతవరకు వెంకటరమణ లావణ్య దంపతులు జయప్రదం చేయాలని కోరారు ప్రత్యేక పూజా కర్యక్రమాలు గ్రామ పురోహితులు బ్రహ్మశ్రీ జుత్తాడ వెంకన్న బాబు ఆధ్వర్యంలో జరుపబడును ఆదివారం స్వామివారి తీర్థ ప్రసాదములు పంపిణీ చేయబడును.

# లేబర్ కోడ్లను రద్దు చేయాలని కార్మికుల ఆందోళన

**అరకులోయ, ఫిబ్రవరి 5, మేజర్ న్యూస్:**
లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కార్మికులు బుధవారం ఆందోళన చేపట్టారు. సిఐటియు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్మికులు నినాదాలు చేస్తూ స్థానిక గిరిజన సంస్కృతి మ్యూజియం ముఖ ద్వారం ఎదుట ఆందోళనకు దిగారు.కార్మికులు పోరాడి సంపాదించుకున్న కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లు కార్మికులకు వ్యతిరేకంగా ఉండడం పట్ల ఈ ప్రాంతం కార్మికులు నిరసన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా సిఐటియు,ఆదివాసీ గిరిజన సంఘం నాయకుడు కిండంగి.రామారావు మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం చెల్లించకపోగా,కనీస సౌకర్యాలను కూడా కల్పించకుండా కార్మికులను అణిచివేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతోందని విమర్శించారు. కార్మిక వ్యతిరేక కోడ్లను రద్దు చేసేంతవరకు ఆందోళనలు చేపట్టడం, నిరసనలు వ్యక్తం చేయడం,దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని పాలకులు,అధికారులకు వినతి పత్రాలు అందజేయడం వంటి కార్యక్రమాలు చేపడుతూనే ఉంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంక్షేమ సంఘం నాయకులు తులసమ్మ, లక్ష్మి,రాజు,బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వాసుపత్రులలో రోగులు ఫుల్...వైద్యం నిల్...

**- సామాన్యులకు అందని వైద్యం.. - ప్రైవేటు ఆసుపత్రుల వైపు సాగుతున్న పయనం. - టెస్టులు, మందుల పేరిట భారీ దోపిడి..**

**నరసన్నపేట ఫిబ్రవరి 5 మేజర్ న్యూస్ :**
ప్రభుత్వం పేదల వైద్యానికి అధిక ప్రాధాన్యత నివ్వాలని, పేద బడుగు బలహీనవర్గాలకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలనే సంకల్పం కొందరు వైద్యుల నిర్లక్ష్యం వల్ల నీరు గారి పోతుంది. నరసన్నపేట ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో వైద్యం కోసం ప్రతిరోజు వందల మంది వస్తూ ఉంటారు. కానీ రోగులు ఆశించినంత వైద్యం ఇక్కడ డాక్టర్లు అందడం లేదు. దీనికి ప్రధాన కారణం కొంతమంది వైద్యుల నిర్లక్ష్య వైఖరి, రోగుల అవసరాల మేరకు వైద్యం అందించవలసిన సిబ్బంది కనీస ప్రభుత్వ నియమాలు పాటించకపోవడంతో రోగులు ఆపసోపాలు పడవలసి వస్తుంది. ప్రతిరోజు వైద్యులు హాజరు అందుబాటులో ఉన్న డాక్టర్ల వివరాలు నోటీస్ బోర్డ్ లో ప్రకటించకపోవడంతో వైద్యులు ఉన్నారా లేదా అని



సంశయంతో రోగులు పడిగాపులు కాస్తున్నారు. ఏ వైద్యుడు తమ రోగాన్ని పరీక్షిస్తారో తెలియడం లేదు. ఒక్క వైద్యుడు ఉండవలసిన చోట నలుగురైదురు వైద్యులు ఉండడంతో రోగి తమ బాధలను చెప్పుకునేందుకు అవకాశం లేకుండా పోతుందని కొంతమంది రోగులు వాపోతున్నారు. ప్రభుత్వాసుపత్రిలో సరైన వైద్యం అందక రోగులు ప్రైవేట్ ఆసుపత్రులు చుట్టూ తిరుగుతున్నారు. అక్కడ వైద్య పరీక్షల పేరిట, మందుల పేరిట భారీ దోపిడీ జరుగుతుంది. మందుల షాపు షాపులన్నీ వైద్యశాల గా మారుతున్నాయి. అక్కడికి వచ్చే వైద్యులు భారీ ఎత్తున ఫీజులు, టెస్టుల పేరిట ఘరానా దోపిడీ జరుగుతుంది. వేలల్లో మందులు రాస్తూ వైద్యం పేరిట రోగులను నిలువు దోపిడీ చేస్తున్నారు. ప్రభుత్వ వైద్యులలో కొంతమంది ప్రైవేట్ క్లినికల్ నడుపుతూ ప్రభుత్వ ఆశయానికి గండి కొడుతున్నారు. ప్రైవేటు వైద్యశాలల వైపు రోగులను తరలిస్తున్నట్టు సమాచారం.

# పొగ మంచుతో పొంచి ఉన్న ప్రమాదాలు

**కోటబొమ్మాళి, ఫిబ్రవరి 5, మేజర్ న్యూస్:**
ఉదయం వేళలో బారెడు పొద్దెక్కినా మంచు తెరలు దట్టంగా ఉండడంతో వాహన చోదకులకు, రైతులకు ప్రమాదాలు పొంచి ఉన్నాయి. ముఖ్యంగా జాతీయ రహదారి పై పరిస్థితి కొంత ఆందోళనకరంగానే ఉంది. నిండా పొగ మంచు కురుస్తుండటంతో వాహనదారులు లైట్లు వేసుకుని నిదానంగా వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఏ మాత్రం అశ్రద్ద వహించినా ప్రమాదాలు



జరిగే అవకాశాలున్నాయి. మరి ముఖ్యంగా శ్రీపురం మార్కెట్ వద్ద రైతులు కొనుగోలుదారులు జాగ్రత్త వహించాలని తరచుగా అక్కడ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఉదయం 10 గంటలైనా జాతీయ రహదారులు, గ్రామ రహదారుల్లో మంచుకురుస్తుండడంలో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. మరో పక్క రబీలో వేసుకున్న అపరాలకు, మామిడి, జీడి పువ్వుదశలో ఉన్నందున మంచు ప్రభావంతో తీవ్రంగా దెబ్బతీస్తుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# ఉపాధి హామీ పథకంలో అవినీతి

**- మాస్టర్లలో మాయాజాలం**

**కోటబొమ్మాళి, ఫిబ్రవరి 5, మేజర్ న్యూస్:**
కోటబొమ్మాళి మండలంలో ఉపాధి హామీ పథకం అవినీతిమయమైంది. మండల ఉపాధి హామీ ఏపీవో, టెక్నికల్ అసిస్టెంట్లుతో క్షేత్రస్థాయి సిబ్బంది కుమక్కై అడ్డగోలుగా వ్యవహరిస్తున్నారు. మస్టర్లలో మాయాజాలం ప్రదర్శిస్తున్నారు. పనికి వచ్చే వారి నుంచి రూ.100, రానివారికి మస్టర్ వేసి రూ.750 వసూలు చేస్తున్నారు. కూలీలు చేసిన పనికన్నా ఎక్కువ చూపి



వారికి అదనంగా లబ్ధి చేకూరుస్తూ అందులో వారు కొంత మొత్తం మింగేస్తున్నారు. కొన్నిచోట్ల ఇతర ప్రాంతాల్లో ఉన్న వలసకూలీలకు, ప్రైవేటు ఉద్యోగుల పేరుతో జాబ్‌కార్డులు జారీ చేసి వారు పనులకు హాజరువుతున్నట్లు చూపి జేబులు నింపుకుంటున్నారు. ఇక కుటుంబంలోని కొందరు పనికి వచ్చి కొందరు రాకపోతే రాని వారికి కూడా మస్టర్ వేసి వారి నుంచి రూ.500 వసూలు చేస్తుండగా అసలు గ్రామాల్లో లేనివారికి కొందరికి మస్టర్లు వేసి అలాంటి వారి నుంచి పడిన కూలీలో సగం వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇలా ప్రతి వారం కోట్లాది రూపాయలు బుక్కేస్తున్నారు. అందులో స్థానికంగా పెత్తనం చేసే అధికార పార్టీ నేతకు కొంత ముట్టచెప్తున్నారు. గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి వరకూ పర్యవేక్షించే అధికారులకూ వాటాలు ఇస్తున్నారు. సామాజిక తనిఖీలు జరిగినప్పుడు అధికారులు కూడా మామూళ్లు ఇచ్చి మమ అనిపిస్తుండటంతో సిబ్బంది వసూళ్ల పర్వానికి అడ్డూఅదుపూ లేకుండాపోయిందని బహిరంగ విమర్శలు వినిపిస్తున్నాయి.

**కొలతల్లో కిరికిరి :** వాస్తవ లెక్కల ప్రకారం రోజువారీ చాలా ప్రాంతాల్లో చేసిన పనికి రూ.150నుంచి రూ.180 వరకు కూలి వస్తుండగా అదనపు కొలతలు చూపి రూ.250నుంచి రూ.280 వరకు వచ్చేలా సిబ్బంది చేస్తున్నట్లు సమాచారం. అలా చేసిన పనికన్నా కూలీలకు వారానికి అదనంగా ఆరేడు వందలు వస్తుండటంతో వారి నుంచి రూ.200 వసూలు చేస్తున్నారు. చేసిన పనికన్నా ఎంతో కొంత తమకు కూడా అదనంగా వస్తుండటంతో కూలీలు చాలా ప్రాంతాల్లో కిమ్మనకుండా సిబ్బంది అడిగిన మొత్తం ఇస్తున్నట్లు సమాచారం. ఎక్కడక్కడా ఎవ్వరైనా ప్రశ్నిస్తే ఉన్నతాధికారులకు పంపాలని సిబ్బంది చెప్తున్నట్లు తెలుస్తోంది.

# తూర్పుకాపు జాతి ఆణిముత్యాలకు అభినందన.సత్కారం..

**శ్రీకాకుళం ఫిబ్రవరి 5 మేజర్ న్యూస్ :**
నీతి నిజాయితీ నిబద్ధత కలిగిన తూర్పు కాపు సామాజిక వర్గం ప్రతినిధులు లంక గాంధీ... శాసపు జోగినాయుడు లకు మంగళ వారం రాత్రి శ్రీకాకుళం జిల్లా తూర్పు కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అభినందన సత్కారం చేశారు.. శ్రీకాకుళం జిల్లా బంగారు వర్తక సంఘం అధ్యక్షులు గా ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన లంక గాంధీ కు ,జర్నలిజంలో విశేష ప్రతిభా పాటవాలు చూపే సీనియర్ జర్నలిస్ట్ జాతి పట్ల అమితమైన అభిమానం గౌరవం



విశ్వాసం వున్న శాసపుజోగినాయుడు ఇరువురుకు శ్రీకాకుళం జిల్లా తూర్పు కాపు సంఘం మరియు ఉద్యోగ సంఘం సంయుక్తంగా ఘన సత్కారం చేశారు. ఈ కార్యక్రమానికి శ్రీకాకుళం జిల్లా తూర్పుకాపు సంక్షేమ సంఘం అధ్యక్షుడు సురంగి మోహన రావు అధ్యక్షతన జరిగిన ఈ సత్కార కార్యక్రమంలో తూర్పు కాపు సామాజిక వర్గం ప్రతినిధులు డోల జగన్, ఇజ్జాడ శ్రీను, ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు.కొరికాణ రవి కుమార్ సుడా చైర్మన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆత్మీయ అతిథిగా బీజేపీ నేత సోనాపురం కిరణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘం నాయకులు డాక్టర్ ముచ్చేర్ల రామ జోగినాయుడు కిల్లారీ నారాయణ రావు.అంకడాల తవిటన్న.దన్నాన మోహన్..కురిటి దుర్గారావు.డాక్టర్ చంధక రామకృష్ణ నేతల అప్పారావు.మెంటాడ సాంబమూర్తి తూర్పు కాపు సంక్షేమ సంఘం నేతలు డోల బాలవంశీకృష్ణ ఎస్.సత్యనారాయణ..పతివాడ సురేష్... వ్యాయామ ఉపాధ్యాయులు బొత్స శ్రీనివాసరావు.. తదితరులు పాల్గొన్నారు.

# వెట్టి చాకిరి నిర్మూలనే ప్రధాన ధ్యేయం..

**- సహాయ కార్మిక అధికారి వి. జయశంకర్.**



**నరసన్నపేట ఫిబ్రవరి 5 మేజర్ న్యూస్ :**
వెట్టి చాకిరి నిర్మూలనే ప్రధాన ధ్యేయంగా, సహాయ కార్మిక అధికారి విభూతి జయశంకర్ ఆధ్వర్యంలో నరసన్నపేట పట్టణంలోని దుకాణాలను/ సంస్థలను బుధవారం తనిఖీలు నిర్వహించారు. వెట్టి చాకిరీ కార్మికులను గుర్తించడం లో భాగంగా ఈ తనిఖీలు చేపట్టారు. 18 సంవత్సరాలు నిండని బాల కార్మికులు ఎక్కడైనా పని చేసిన ఎడల ఆ సంస్థలపై కఠిన చర్యలు తీసుకోబడతాయని, యజమానులను హెచ్చరించిన సహాయ కార్మిక అధికారి. ఈ సందర్భంగా దుకాణాల యజమానులు, ఉద్యోగులుతో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. వెట్టి చాకిరి నిర్మూలన ప్రధాన ధ్యేయమని, శ్రీకాకుళం జిల్లాలో వెట్టిచాకిరి నిర్మూలించాలని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహణలో ఏ ఎల్ ఎస్ కోఆర్డినేటర్ పూడి జనార్దన్ రావు, సిఆర్ఎంటి లక్ష్మణరావు నినాదాలు చేస్తూ పాల్గొన్నారు.

# చెరువు ఆక్రమణలు తొలగించేది ఎప్పుడు?

**-ఆర్డీవో ఆదేశాలు బేఖాతర్ -పేదలకు ఓ న్యాయం పెద్దలుకు ఓ న్యాయమా**

**సంతబొమ్మాళి, ఫిబ్రవరి 5, మేజర్ న్యూస్:**
ఉన్నతాధికారుల ఆదేశాలను పాటించడం కింద స్థాయి ఉద్యోగుల కర్తవ్యం. అయితే నౌపడ సచివాలయం ఉద్యోగులు అందుకు భిన్నంగా వ్యవహరిస్తుంటారు. మండలం నౌపడలో లచ్చయ్య ఒడ్డు చెరువు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆక్రమించుకున్నారని, ఇల్లు పట్టాలు ఇచ్చారని ప్రభుత్వ స్థలం ఆక్రమించుకోవడంతో డ్రైనేజీ సమస్య తలెత్తిందని జనవరి 20వ తేదీన స్పందనలో గ్రామానికి చెందిన అనపాన నగేష్ ఫిర్యాదు చేశారు. స్పందనలో ఫిర్యాదు మేరకు జనవరి 31వ తేదీన టెక్కలి ఆర్డిఓ కృష్ణమూర్తి సంఘటన స్థలాన్ని పరిశీలించి ఆక్రమణలు తొలగించి బోర్డు ఏర్పాటు చేయాలని స్థానిక రెవెన్యూ, పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. ఆర్డీవో ఆదేశాలతో మరుసటి రోజు జనవరి ఒకటో తేదీన పేదలకు కేటాయించిన ఇల్లు స్థల పొజిషన్లను రద్దుచేసి ఆ స్థలం మొత్తం జెసిబి తో చదును చేసి ప్రభుత్వ స్థలమని బోర్డు ఏర్పాటు చేశారు. అంతవరకు బాగానే ఉన్నా చెరువును ఆక్రమించిన







రియల్ ఎస్టేట్ వ్యాపారుల పై వారం రోజులు కావస్తున్న ఎటువంటి చర్యలు తీసుకోలేదు. చెరువు స్థలం ఆక్రమణకు ఏ మేరకు గురైందో అన్న సర్వే కూడా చేయలేదు. సదరు రియల్ ఎస్టేట్ వ్యాపారికి నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్నారు.